



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19 వ వసంతంలోకి ...

రంగారెడ్డి వికారాబాద్ మేడ్చల్

శుక్రవారం 14 నవంబర్ 2025 : పేజీలు 8


## ఏసీబీ అధికారులకు పట్టుబడిన ఆదిభట్ల టౌన్ ప్లానింగ్ అధికారులు





ఆదిబట్ల, మేజర్ న్యూస్, ( నవంబర్ 13 ): విశ్వసనీయ సమాచారంతో ఆదిభట్ల మున్సిపల్ కార్యాలయంలో గురువారం ఏసీబీ అధికారులు సోదలు నిర్వహించారు. టౌన్ ప్లానింగ్ అధికారి వరప్రసాద్, అసిస్టెంట్ వంశీ ఓ ఇల్లు నిర్మాణం అనుమతుల విషయంలో ఆనంద్ అనే వ్యక్తి దగ్గర నుంచి రూ.75 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికా రులు వలపన్ని టౌన్ ప్లానింగ్ అధికారులను అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా యాంటీ కరప్షన్ బ్యూరో డి ఎస్ పి గంగసాని శ్రీధర్ మాట్లాడుతూ ఈనెల ఆరో తారీఖున ఇంటి నిర్మాణ బాధితుని దగ్గర నుంచి ఫిర్యాదు అందిందని తెలిపారు.400 గజాలలో నాలుగు అంతస్తులు నిర్మాణం కోసం దరఖాస్తు చేసుకున్నారని అన్నారు.అట్టి అనుమతుల కోసం రూ.1,50,000 బాధితుని దగ్గర నుంచి టౌన్ ప్లానింగ్ అధికారులు డిమాండ్ చేశారని, అందులో రూ.75వేలు అధికారులకు ఇవ్వడంతో రెడ్ హ్యాండ్ గా పట్టుకుకొని అరెస్టు చేసినట్లు తెలిపారు.

# లెక్కా... పక్కా...!

- ఐదేళ్ల తర్వాత 7వ చిన్న నీటి వనరుల గణన
- జిల్లాలో సర్వే ప్రారంభం, 20 రోజుల్లో పూర్తి చేసేలా ప్రణాళిక
- తేలనున్న చెరువులు, నీటి కుంటలు, వాగులు, బోరు బావులు, చెక్ డ్యాంలు





రంగారెడ్డి, మేజర్ న్యూస్ (నవంబర్ 13) : సాగునీటి రంగంలో చిన్న నీటి వనరుల లెక్క తేలనుంది ఐదేళ్ల తర్వాత 7వ చిన్న నీటి గణన జిల్లాలో ప్రారంభించారు. 20 రోజుల్లో ఈ గణన పూర్తి చేసేందుకు లక్ష్యం పెట్టుకుని అధికారులు ముందుకు సాగుతున్నారు. తహసీల్దారు, ఎంపీఎస్వో, నీటి పారుదల శాఖ ఏఈలు సూపర్‌వైజర్‌గా, జీపీవోలు, పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఏఈవోలు ఎన్యూమరేటర్లుగా కొనసాగుతున్నారు. ఈ సర్వేలో 240 మంది జీపీవోలు, 49 మంది గ్రామ పంచాయతీ సెక్రటీలు, 27 మంది టెక్నికల్ అసిస్టెంట్లు, 87 మంది ఎఫ్ఏలు, 10 మంది ఏఈవోలు, ఏడుగురు వీఆర్ఏలు పాల్గొంటున్నారు. క్షేత్ర స్థాయిలో పర్యటించి రెండు వేల హెక్టార్లలోపు విస్తీర్ణం ఉన్న జలవనరుల గణన మొబైల్ ఆప్లికేషన్ ద్వారా చేస్తున్నారు. నీటి పారుదల రంగంలో ప్రణాళిక, విధాన రూపకల్పన, సమగ్ర సమాచారం కోసం కేంద్ర ప్రభుత్వం ఐదేళ్లకోసారి చిన్న నీటి వనరుల (మైనర్ ఇరిగేషన్) గణన నిర్వహిస్తుంది. ఇందులో భాగంగా ఈ ఏడాది జరగనున్న జల వనరుల గణనకు సాంకేతికతను ఉపయోగించనున్నారు. గత సర్వేలో చేపట్టిన సమాచారం ఆధారంగా వివరాలను సేకరింస్తున్నారు. జిల్లాలో చిన్ననీటి వనరులు ఎన్ని ఉన్నాయనేది గుర్తిస్తున్నారు. నీటి లభ్యతను అంచనా వేయడంతో భవిష్యత్‌లో మరిన్నీ ప్రణాళికలను

మిగతా 2లో

## తాండూరు టౌన్‌లో, ధూమ్ ధామ్‌గా బీసీల ధర్మ పోరాట దీక్ష

- 42 శాతం రిజర్వేషన్లు అమలయ్యే వరకు పోరాడుతాం
- రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించవలసిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలదే
- సీఎం రేవంత్ రెడ్డి అఖిలపక్షాలతో ఢిల్లీ వెళ్లి కేంద్రంపై ఒత్తిడి పెంచాలి
- వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో బీసీ చట్టాన్ని అమలు చేయాలి
- జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్ కుమార్

2లో



నినాదాలు చేస్తున్న దృశ్యం

# కుక్కలతో భయం భయం



స్వైర విహారం చేస్తున్న కుక్కలు



పందిపిల్లను చంపిన కుక్కలు

- చేవెళ్లలో కుక్కల బెడద తీవ్రత
- పట్టించుకోని అధికారులు
- కుక్కలతో భయపడుతున్నాంః తలారి వెంకటేష్

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 13)ః చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలో కుక్కల బెడద తీవ్రత ఎక్కువైంది. చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో వీధి కుక్కలు స్వైరవిహారం చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. కుక్కలు మనషులపై, మూగజీవాలపై అనేక దాడిలు, ప్రమాదాలు జరుగుతున్న మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదు. కాలనీలల్లో కుక్కలు గుంపులు, గుంపులుగా

మిగతా 2లో

## 6 గ్యారంటీలలో అన్ని పథకాలను అమలు చేస్తున్నాం

- స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్
- మండలంలో సుడిగాలి పర్యటన చేసిన స్పీకర్
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

2లో



## 6 గ్యారంటీలలో అన్ని పథకాలను అమలు చేస్తున్నాం

**ధారూర్,మేజర్ న్యూస్ (నవంబర్ 13):**6 గ్యారంటీలలో అన్ని పథకాలను అమలు చేస్తున్నామని తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంతోపాటు,మండల పరిధిలోని తడిగోపుల,నాగారం, అవుసుపల్లి,గట్టేపల్లి, అల్లిపూర్ గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ఓపెనింగ్ కార్యక్రమాలలో పాల్గొన్నారు. అనంతరం వ్యవసాయ మార్కెట్ కమిటీలు ఏర్పాటు చేసినటువంటి వద్ద కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఐకెపి ఆధ్వర్యంలో 5 లక్షల నిధులతో పెరటి కోళ్లు మండలానికి రావడంతో లబ్ధిదారులకు కోళ్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలోని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంలో ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేస్తుందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రం గత ప్రభుత్వంలో అప్పుల్లో ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాడని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో



మండల పార్టీ అధ్యక్షుడు మోహన్ సింగ్ మాజీ జడ్పిటిసి పట్లొల్ల రాములు, రామ్ రెడ్డి, అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# కుక్కలతో భయం భయం



కాలనీలో నడుచుకుంటూ వెళ్తున్న చిన్నారులు

**మొదటిపేజీ తరువాయి...**

రోడ్లపై తిరుగుతూ చిన్నపిల్లలు, మహిళలు, వృద్దులను వెంబడించి భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. వీధి కుక్కల స్వైరవిహారం చేస్తూ ప్రజలను బెంబేలెస్తున్నాయి. రాత్రివేళల్లో రోడ్లపై నడుచుకుంటే వెళ్లే వారిని సైతం కుక్కలు భౌ.... భౌ....అంటూ అరుస్తూ భయపెడుతున్నాయి. గతంలో కుక్కల భారినపడి ఎంతో గాయలపాలైన సంఘటనలు ఎన్నో ఉన్నాయి.వీధి కుక్కల నిర్మూలనకు అధికారులు చర్యలు తీసుకోవడంలేదని ప్రజలు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. ఏదైన సంఘటన జరిగితేనే కుక్కలపై చర్యలు తీసుకుంటారా అని పలువురు చర్చిస్తున్నారు. ప్రజల నుంచి నిత్యం ఫిర్యాదులు అందిన అధికారులు మాత్రం వీధి కుక్కల బెడద నుంచి ప్రజలను కాపాడలేకపోతున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి.

**కుక్కల వల్ల సోకే వ్యాధులు**

వీధి కుక్కల స్వైరవిహారం వల్ల ప్రజలకు వ్యాధులు సోకే ప్రమాదం ఉంది. ముఖ్యంగా కుక్కకాటు వల్ల రెబిస్, బ్యాక్టిరియల్ ఇన్స్ఫక్షన్, పరాన్నజీవులు,లైమ్ వ్యాధి, రాకీమౌంటెన్ మచ్చల జ్వరం మొదలైన వ్యాధులు సోకే ప్రమాదం ఉంది. రెబిస్ వైరల్ వ్యాధి కావడంతో జంతువుల ద్వారా మానవులకు సోకుతుంది. కుక్కకాటు ద్వారా రెబిస్ సోకితే ప్రాణాంతకం కావచ్చు. ప్రజలు వీధి కుక్కలకు దూరంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. కుక్కకాటుకు గురైతే వెంటనే వైద్యుని సంప్రదించి రెబిస్ వ్యాధి నివారించడానికి టీకాలు వేయించుకోవడం అవసరం. పెంపుడు కుక్కలు కలిగి ఉంటే వాటిని వ్యాధిరహితంగా చూసుకోవాలి. ప్రతినెల కుక్కలకు టీకాలు వేయించాలి.

**అంబేద్కర్ నగర్ కాలనీలో కుక్కల బెడద తీవ్రత**

చేవెళ్ల మున్సిపల్‌లోని అంబేద్కర్ నగర్ కాలనీలో కుక్కల బెడద తీవ్రంగా ఉంది. కాలనీవాసులు కుక్కల బెడదతో భయభ్రాంతులకు గురవుతున్నారు. చిన్న పిల్లలను బయటకు తీసుకెళ్లాలంటేనే భయపడుతున్నారు. గురువారం ఉదయం వీధి కుక్కలు పంది పిల్లలను వెంటాడి చంపి పీకుతిన్నాయి. ఇటీవల 20వరకు ఉన్న పంది పిల్లలు ప్రస్తుతం 3పంది పిల్లలు మాత్రమే ఉన్నాయి. 17పంది పిల్లలను వీధి కుక్కలు పీకుతిన్నాయి. పాఠశాలలకు వెళ్లేదారిలో వీది కుక్కలు స్వైరవిహారం చేయడంతో పిల్లలను ఆ దారిలో స్కూల్‌కు తీసుకెళ్లాలంటేనే తల్లిదండ్రులు జంకుతున్నారు. పిల్లలకు ఎలాంటి ప్రమాదం జరగముందే అధికారులు కుక్కల బెడద తీర్చాలని కాలనీవాసులు వేడుకుంటున్నారు.

**కుక్కలతో భయపడుతున్నాంః తలారి వెంకటేష్**



అంబేద్కర్ నగర్ కాలనీలో వీధి కుక్కలు ఎక్కువగా ఉన్నాయి. ప్రతిరోజు కాలనీలో కుక్కలు గుంపులు గుంపులుగా స్వైరవిహారం చేస్తూ భ్రయబాంతులకు గురిచేస్తున్నాయి. కుక్కలు ఎప్పుడు ఎవరిని కరుస్తాయో అంటూ భయపడుతున్నారు. వృద్దులు, పిల్లలు ఒంటరిగా వెళ్లాలంటేనే కుక్కలను చూసి జంకుతున్నారు. కాలనీలో ఇటీవల పందులు సంచరించడంతో వాటిని పీకుతినేందుకు కుక్కల తీవ్రత మరింత పెరిగింది. గురువారం ఉదయం పంది పిల్లను పీకుతింటున్న కుక్కలను ఎంత తరిమిన వెళ్లకుండా మనుషులపైకే మొరుగుతున్నాయి. ఇప్పటికైన అధికారులు స్పందించి కాలనీలో సంచరిస్తున్న కుక్కలపై ఇక్కడి నుంచి తరలించాలని కోరుతున్నాము.

# లెక్కా..పక్కా..!

**మొదటిపేజీ తరువాయి...**

రూపొందిస్తున్నారు. తాజాగా చేపడుతున్న గణన తర్వాత కేంద్రం అవసరమైన నిధులు విడుదల చేసే అవకాశం ఉంది. ఐదేళ్లలో బోరు బావుల సంఖ్య భారీగా పెరిగింది. సాగునీటి రంగానికి ప్రభుత్వం ఉచితంగా 24 గంటల విద్యుత్‌ను సరఫరా



చేయడంతో పాటు దరఖాస్తు చేసుకున్న ఏడాదిలోగా కనెక్షన్లు ఇస్తుండటంతో అనేక మంది రైతుల బోరుబావులు వేసుకునేందుకు ప్రాధాన్యత ఇచ్చారు. ప్రస్తుతం చేపట్టనున్న సర్వే మొత్తం మొబైల్ యాప్‌లోనే నిక్షిప్తం చేస్తున్నారు. గ్రామాల వారీగా గుర్తించిన చిన్న నీటి వనరులకు జియో ట్యాగింగ్ చేయడంతో పాటు ఫోటో తీసి అప్‌లోడ్ చేస్తున్నారు. గతంలో సేకరించిన వనరులను ప్రామాణికంగా తీసుకుని లెక్కిస్తున్నారు. యాప్‌లో నమోదు చేయడంతో గ్రామాల వారీగా నీటినరుల ఇంటర్‌నెట్ ద్వారా తెలుసుకుంటున్నారు. గతంతో పోలిస్తే.. ఈ సర్వేలో సౌర విద్యుత్, బిందు సేద్యం, నీటి లభ్యత, నిల్వ సామార్థ్యం, సాగు నీటి వినియోగం, ఆయకట్టు, విద్యుత్ వినియోగం, సాగవుతున్న పంట, తదితర వివరాలను సేకరిస్తున్నారు. సర్వేను ముఖ్య ప్రణాళిక, రెవెన్యూ, గ్రామీణాభివృద్ధి, వ్యవసాయ, భూగర్భజల వనరుల శాఖలు సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి.

**జిల్లాలో 6వ చిన్ననీటి గణనలోని వివరాలు..**

గ్రామాలు : 599
భూగర్భ జలాలు..
తవ్విన భావులు : 1,029
లోతులేని గొట్టపు బావులు (35మీటర్లు-115 అడుగులు) : 1,824
మధ్యస్థ తొట్టి బావులు (35 మీటర్ల నుండి 70 మీటర్లు, 115 అడుగుల నుంచి 230 అడుల వరకు) : 26,766
లోతైన గొట్టపు బావులు (70 మీటర్లు లేదా 230 అడుగుల కంటే ఎక్కువ) : 29,275
మొత్తం 58,894



**ఉపరితల నీరు..**

ట్యాంకులు, చెక్‌డ్యాంలు, వ్యవసాయ చెరువులు : 2,966
లిఫ్ట్ ఇరిగేషన్ : నది, ట్యాంక్‌లు మొదలైనవి : 371
మొత్తం : 3,337

**నీటి వనరులపై పకడ్బందీగా గణన**

జిల్లాలో చిన్ననీటి వనరుల లెక్క తేల్చేందుకు క్షేత్ర స్థాయిలో సర్వే నిర్వహిస్తున్నాం. చిన్న నీటి గణన పకడ్బందీగా నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నాం. ఈ సారి సాంకేతికతను పూర్తి స్థాయిలో వినియోగించకుని సర్వే చేపడుతున్నాం. చిన్న నీటి వనరులను గుర్తించడం, నీటి లభ్యతను అంచనా వేసి వనరుల అభివృద్ధికి చేపట్టాల్సిన ప్రత్యేక ప్రణాళికను రూపొందించేందుకు సర్వే జరుగుతుంది. అలాగే భూగర్బ జలాల సంరక్షణకు చేపట్టాల్సిన చర్యలు, ప్రత్యక కార్యాచరణ తయారు చేస్తున్నాం. జిల్లాలో నిర్వహిస్తున్న ఈ గణన 20 రోజుల్లో పూర్తి చేసేలా ప్రణాళికలను తయారు చేయడం జరిగింది.

**జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి సౌమ్య**

## తాండూరు టౌన్‌లో, ధూమ్ ధామ్‌గా
# బీసీల ధర్మ పోరాట దీక్ష

**తాండూరు, మేజర్ న్యూస్ ( నవంబర్ 13):** బీసీలకు విద్య ఉద్యోగ రాజకీయ రంగాల్లో 42% రిజర్వేషన్లను సాధించేవరకు ఉద్యమం కొనసాగుతుందని జాతీయ బీసీ సంఘం కార్యవర్గ సభ్యులు & తాండూర్ నియోజకవర్గ కన్వీనర్ కందుకూరి రాజ్ కుమార్ అన్నారు. గురువారం నాడు ఉదయం తాండూర్ పట్టణంలో అంబేద్కర్ కూడలి వద్ద తాండూర్ నియోజవర్గ బీసీ సంఘం ఆధ్వర్యంలో బీసీల ధర్మ పోరాట దీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ రిజర్వేషన్లు సాధించే వరకు బీసీ ఉద్యమం నిరంతరంగా కొనసాగుతుంది. బీసీ రిజర్వేషన్ల అమలుకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పూర్తి బాధ్యత తీసుకొని, అన్ని రాజకీయ పార్టీలను ఏకతాటిపైకి తెచ్చి ఢిల్లీ వెళ్లి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కూడా బీసీల రిజర్వేషన్ల అంశంపై సానుకూలంగా స్పందించి వెంటనే వాటిని 9వ షెడ్యూల్‌లో చేర్చాలని రాజ్ కుమార్ డిమాండ్ చేశారు.బీసీలది ఆత్మగౌరవ పోరాటం అని 60 శాతం జనాభా ఉన్న బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు అడ్డుకోవడం అన్యాయం అని బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో న్యాయబద్ధమైన



హక్కులు సాధించడానికి ధర్మబద్ధంగా పోరాటం చేస్తుంటే, కొంతమంది అక్రమంగా, అధర్మంగా అడ్డుకుంటున్నారు. బీసీలు రాజకీయంగా ఎదగడం జీర్ణించుకోలేక కొంతమంది కోర్టుల్లోకి వెళ్ళారు అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు, మహిళా ప్రతినిధులు, యువజన నాయకులు మాట్లాడుతూ ....తాండూర్ నుండి ఢిల్లీ వరకు బీసీల రిజర్వేషన్ల సాధన కోసం ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాం. బీసీ హక్కుల సాధన వరకు ఈ పోరాటం ఆగదు అని పలువురు స్పష్టం చేశారు.ఈ దీక్ష లొ రాష్ట్ర నాయకులు సయ్యద్ సుకుర్, జిల్లా నాయకులు గడ్డం వెంకటేష్, మహిళా సంఘం అధ్యక్షురాలు కార్యదర్శులు అనిత, మంజుల, నరసమ్మ, విజయలక్ష్మి, శివలీల,యాలాల్, పెద్దముల్, తాండూర్ మండలల అధ్యక్షులు చెన్నారం లక్ష్మణ చారి, శ్రవణ్ కుమార్, బసంత్ కుమార్, మీడియా ఇంచార్జ్ బసవరాజ్, విద్యావంతుడు పర్యాద రామకృష్ణ, స్వేరోస్ మరియు యువతరం ఫౌండేషన్ నాయకులు, అరుణ్ రాజ్ ,శివ, నాయి బ్రాహ్మణ సమాజం సభ్యులు పరమేష్, ఆర్టీసీ నాయకులు, బీసీ సంఘం నాయకులు, రాము ముదిరాజ్, మంతటి రాజు, పరమేష్, జోసఫ్, రాజు,ప్రవీణ్,పండు గౌడ్, దుబాయ్ వెంకట్, నరసింహ, జగన్, నరహరి, కార్తీక్, కిరణ్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# తక్కువ ఖర్చుతో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకునేలా అవగాహన కల్పించాలి

- ఇల్లు నిర్మాణానికి స్తోమతలేని లబ్ధిదారులకు స్వయం సహాయక సంఘాల ద్వారా రుణాలు ఇచ్చి ప్రోత్సహించాలి
- గృహ నిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వి.పి.గౌతం


సమావేశంలో మాట్లాడుతున్న
గృహ నిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వి.పి.గౌతం

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (నవంబర్ 13)ః** స్వంత స్థలాలు లేని అర్హులైన లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించేందు చర్యలు తీసుకోవాలని గృహ నిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వి.పి.గౌతం తెలిపారు. గురువారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతి, డబుల్ బెడ్ రూమ్ ల కేటాయింపు తదితర అంశాలపై ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్లు, హౌసింగ్ ఇంజనీయర్లు, విద్యుత్తు శాఖ అధికారులతో గృహ నిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వి.పి. గౌతం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా గృహ నిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వి.పి. గౌతం మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ కార్యక్రమం ప్రతి ఒక్కరికి ఇళ్లు కలిగి ఉండడం ఆత్మ గౌరవానికి సంబంధించిన విషయమన్నారు. జిల్లాలో 12 వేల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయినప్పటికీ, లబ్ధిదారుల్లో గృహ నిర్మాణానికి ఖర్చు ఎక్కువ అవుతుందనే భయంతో పనులు మొదలు పెట్టడం లేదని తెలుపుతూ తక్కువ ఖర్చులో ఇంటి నిర్మాణం చేసుకునేలా అవగాహన కల్పించాలని ఆయన అధికారులకు సూచించారు. ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యి ఇల్లు నిర్మాణానికి స్తోమతలేని లబ్ధిదారులకు స్వయం సహాయక సంఘాల ద్వారా రుణాలు ఇచ్చి ప్రోత్సహించాలని ఆయన సూచించారు. అదేవిధంగా ఇందిరమ్మ కమిటీలు ప్రత్యేక చొరవ తీసుకొని ఇళ్లు నిర్మించుకునేలా అధికారులు చొరవ చూపాలని ఆయన తెలిపారు. జిల్లాలో ఇప్పటికీ పూర్తయిన, నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ లను పూర్తిగా స్వంత స్థలం లేని అర్హులైన లబ్ధిదారులకు కేటాయించాలని ఆయన అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మా5పాడుతూ... జిల్లాలో ఇప్పటికీ ఇందిరమ్మ ఇళ్లు గ్రౌండింగ్ కాని వాటికి పనులు మొదలయ్యేలా అదిరే అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. మంజూరు అయిన ఇండ్లు నిర్మించుకోనట్లయితే ఇండ్లు రద్దు అవుతాయని ఆయన తెలిపారు. ఇండ్ల నిర్మాణం కోసం లబ్ధిదారులకు ఖర్చు తగ్గే విధంగా ఇటుకలు తయారు చేసే యాజమాన్యాలకు లాభార్జితంతో కాకుండా తక్కువ ధరకు లబ్ధిదారుని అందించాలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, డీఆర్డిఓ శ్రీనివాస్, హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ దశరథ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.



# ఆసుపత్రి నిర్మాణ పనుల పరిశీలన



**కొడంగల్, మేజర్ న్యూస్ (నవంబరం 13):** ఆసుపత్రి నిర్మాణ పనంలనం సూపరిండెంట్ చంద్ర ప్రియ పరిశీలించారు. కొడంగల్‌లో నిర్మిస్తున్న 220 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను వైద్యులు, అధికారులతో కలిసి ఆమె గురువారం పరిశీలించారు. నిర్మాణ పనులు తుది దశలో ఉన్నాయని ఆమె తెలిపారు. అదే విధంగా ఆసుపత్రికి సంబంధించిన పలు సౌకర్యాలు అటెండెంట్, వెయిటింగ్ హాల్ తదితర వాటిని పరిశీలించారు. ఈ సందర్భంగా వైద్యులు సాకేత్, వైద్య సిబ్బంది ఉన్నారు.

# గిరిజన యువతకు బంగారు అవకాశం

- డీఈఈటీ ప్లాట్‌ఫారమ్‌లో వెంటనే నమోదు చేసుకోండి
- జిల్లా ఎస్టీ వెల్ఫేర్ ఆఫీసర్ పద్మజ



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (నవంబర్,13):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని గిరిజన నిరుద్యోగ యువతకు శిక్షణ, ఉపాధి అవకాశాలను విస్తృతంగా అందించేందుకు డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ ప్లాట్‌ఫారమ్ లో వెంటనే పేరు నమోదు చేసుకోవాలని జిల్లా ఎస్టీ వెల్ఫే ర్ ఆఫీసర్ పద్మజ సూచిం చారు. శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఆమె పేర్కొంటూ,.. గిరిజన యువత రిజిస్ట్రేషన్‌లను సమర్థవంతంగా ట్రాక్ చేసి పర్యవేక్షించేందుకు ట్రైకార్ హైదరాబాద్ జనరల్ మేనేజర్, రాష్ట్ర డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ డైరెక్టర్‌తో కలిసి ప్రత్యేక లాగిన్ ఆధారిత డ్యాష్‌బోర్డ్‌ను రూపొందించినట్లు తెలిపారు. గిరిజన నిరుద్యోగ యువత http://deet.telangana.gov.in వెబ్‌సైట్‌లో Referral Code: JSPA ఉపయోగించి తమ వివరాలు నమోదు చేసుకుని స్కిల్ డెవలప్మెంట్, ఉపాధి అవకాశాలను పొందవచ్చని పద్మజ పేర్కొన్నారు.

# మెట్లకుంటలో ఇందిరమ్మ ఇండ్లు పరిశీలించిన గృహ నిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ పి.వి. గౌతమ్


ఇందిరమ్మ లబ్ధిదారుల ఇంద్రమ్మ ఇల్లు నిర్మాణ దశను అడిగి తెలుసుకుంటున్న పివి గౌతమ్

**బొంరాస్ పేట్, మేజర్ న్యూస్,** మండల పరిధిలోని మెట్లకుంట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ పి.వి గౌతమ్, బుధవారం నాడు జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరితో కలిసి గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్న లబ్ధిదారుల ఇంటికి వెళ్లి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించినందుకు అధికారులు, కానీ స్థానిక ప్రజాప్రతినిధులు మిమ్మల్ని ఎవరైనా డబ్బులు డిమాండ్ చేసి ఎవరికైనా డబ్బులు మీరు ఇచ్చారా అని ఆరా తీశారు. నిర్మాణ దశలో ఉన్న ఇళ్లను పరిశీలించి ఇప్పటివరకు నిర్మాణానికైనా ఖర్చులు వివరాలు, ప్రభుత్వం ఇస్తున్న ఐదు లక్షల రూపాయల్లో నే పూర్తి అవుతున్నాయా అని అడగగా స్లాబ్ లెవల్ కు వచ్చేసరికి ఆరు ఏడు లక్షలు ఖర్చయ్యని మరో రెండు మూడు లక్షలు అయితే ఇల్లు పూర్తి కావని ఇందిరమ్మ ఇల్లు పూర్తి కావాలంటే మొత్తం 10 లక్షల రూపాయలు ఖర్చు పెడితే ఇల్లు పూర్తవుతుందని లబ్ధిదారులు ఆయనకు తెలియజేశారు. ఇది విన్న ఆయన ఇదేంటి ఇంత డబ్బులు ఖర్చు ఎందుకు అవుతున్నాయని పక్కనే ఉన్న స్థానిక ఎంపీడీవో వెంకన్న గౌడ్ ను ఆరా తీయగా, ఇందిరమ్మ ఇల్లు అని ఒకేసారి స్టార్ట్ కావడంతో లేబర్ చార్జీ, మెటీరియల్ కాస్ట్ అలాగే, సెంట్రింగ్ మేస్త్రిలు కూడా స్లాబు చార్జి పెంచారని ఆయనకు వివరించారు. మహిళా శక్తి పథకం ద్వారా కొంతమందిని గుర్తించి సెంట్రింగ్ మేస్త్రి ట్రైనింగ్ ఇప్పించి ఇందిరమ్మ ఇల్లు తక్కువ ధరలో కట్టించాలని ఎంపీడీవోకు ఎంపీడీవోకుసూచించారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరై ఇంతవరకు ఇళ్ల నిర్మాణం చేపట్టని లబ్ధిదారుల ఇంటికి వెళ్లి ఎందుకు పనులు ప్రారంభించలేదని లబ్ధిదారులను ఆరా తీయగా నిర్మాణానికి డబ్బులు లేకపోవడంతో ఇంకా పనులు మొదలు పెట్టలేమని లబ్ధిదారులు సమాధానమిచ్చారు. అక్కడ ఉన్న రాష్ట్ర ఉపాధి హామీ కౌన్సిల్ సభ్యులు నరసింహులు గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేష్ రెడ్డి, లను ప్రజా ప్రతినిధులు ఇలాంటి విషయాల్లో మీరు ముందుండి ఎవరైనా కాంట్రాక్టర్ కు అప్పజెప్పి, మహిళా సంఘాల ద్వారా లబ్ధిదారులకు రుణాలు ఇప్పించి ఇలాంటి వారికి తోడ్పాటు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రామచంద్రారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రాములు గౌడ్, మాజీ ఎంపీటీసీ నర్సింలు నాయుడు, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గోవర్ధన్ రెడ్డి, స్థానిక పంచాయతీ సెక్రటరీ సిద్దు, స్థానిక పార్టీ నాయకులు హాజీ బాబా, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# అర్హులందరికీ సంక్షేమ పథకాలు...

- ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి
- లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (నవంబర్ 13)**అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం కుల్కచర్ల మండల కేంద్రంలోని రైతు వేదికలు లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి, కాంగ్రెస్ బ్లాక్ టు అధ్యక్షుడు భరత్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్, పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, తహసిల్దార్ మనోహర్ చక్రవర్తి, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, మాజీ మండల అధ్యక్షుడు వెంకటయ్య గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జంగయ్య ముదిరాజ్, మండల నాయకులు కృష్ణారెడ్డి, మండల నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

**Name Change Notice**

I, Padmavathi, W/o Nagavarapu Murali, residing at H. No : 7-153/7/1, Ram Nagar Colony, Ghatkesar, hereby declare that I have changed my name from Padmavathi to Venkata Padmavathi for all purposes. Henceforth, I shall be known as Venkata Padmavathi only.

Sd/-
(Venkata Padmavathi)
Place: Ghatkesar

# రెండు ఇసుక ఫిల్టర్‌ల ధ్వంసం

ఆమనగల్లు, మేజర్ న్యూస్ (నవంబర్ 13) ఆమనగల్లు మండలంలోని ఆకుతోటపల్లి, గౌరారం, శెట్టిపల్లి గ్రామాల శివారులలో గురువారం రెండు ఇసుక ఫిల్టర్ల ను జెసిబి సహాయంతో ధ్వంసం చేసినట్లు ఎస్సై వెంకటేష్ తెలిపారు. ఈ సందర్భంగా అక్రమంగా ఇసుక ఫిల్టర్ లను ఏర్పాటు చేసి మట్టితో కృత్రిమ ఇసుక తయారుచేసి విక్రయించి సొమ్ము చేసుకుంటున్న ఫిల్టర్ నిర్వాహకులపై కేసులు నమోదు చేసినట్లు ఆయన వివరించారు. అక్రమంగా ఫిల్టర్ ఇసుకను తయారుచేసిన, తరలించిన చట్టరీత్యా చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. దాడులలో ఏఎస్ఐ రామ్ రెడ్డి, కానిస్టేబుల్ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.



# మణికొండలో అంగరంగ వైభవంగా మహాపడిపూజ..





మణికొండ, మేజర్ న్యూస్ (నవంబర్ 13): ఐడియల్ బిల్డర్స్ సురేష్ ఆద్వర్యంలో మణికొండ మున్సిపల్ అల్కాపూర్ టౌన్షిప్‌లో అయ్యప్ప మహపడిపూజ కేశవ గురుస్వామి ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ పూజా కార్యాక్రమానికి ముఖ్యఅతిధిగా సినిమా యాక్టర్ మురళీ మనోహర్, మున్సిపల్ మాజీ చైర్మన్ నరేందర్, మాజీ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ లక్ష్మీ నారాయణ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మురళీ మనోహర్ మాట్లాడుతూ అయ్యప్ప మాల ప్రతి ఒక్కరు నిత్యం నియమ నిబంధనలతో ఉండాలని అలాంటి వారికి అయ్యప్ప కృప ఎల్లప్పుడు ఉంటుందని అన్నారు. నేను అయ్యప్ప మాలను 36 సార్లు దీక్ష తీసుకున్నానని అయ్యప్ప కరుణ కటాక్షాల వల్లనే ఇది జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక అయ్యప్ప భక్తులు, అయ్యప్ప స్వాములు వందలాదిగా పాల్గొని పడిపూజలో పాల్గొన్నారు.

# బీరప్ప గుడి నిర్మాణ పనులు ప్రారంభం

**మాజీ ఎంపీటీసీ ఎద్మ నరేందర్ రెడ్డి**



మంచాల, మేజర్ న్యూస్ (నవంబర్ 13) : మంచాల గ్రామంలోని బీరప్ప దేవాలయ గుడి నిర్మాణ పనులు గురువారం ప్రారంభించారు. నిర్మాణ పనులను మాజీ ఎంపీటీసీ ఎద్మ నరేందర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కురుమ కులస్థులకు చెందిన బీరప్ప గుడి గత కొంత కాలంగా భూ వివాదంలో చిక్కుకొని నిర్మాణ పనులు నిలిచిపోయాయని తెలిపారు. దీంతో సమస్యను ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో భూ వివాద సమస్యకు పరిష్కారం లభించిందని అన్నారు. గురువారం గుడి నిర్మాణ (స్లాబ్) పనులు ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కురుమ కులస్థులు ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి, మాజీ ఎంపీటీసీ ఎద్మ నరేందర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కురుమ సంఘం పెద్దలు, యువకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ గ్రామీణ బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**– బ్యాంకు రీజినల్ మేనేజర్ శీల**

కేశంపేట, మేజర్‌న్యూస్ (నవంబర్ 13): తెలంగాణ గ్రామీణ బ్యాంకు సేవలను ఖాతాదారులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ గ్రామీణ బ్యాంకు రీజినల్ మేనేజర్ శీల సూచించారు. కేశంపేట మండలం కొత్తపేట తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో గురువారం ఖాతాదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బ్యాంకుల ద్వారా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి జీవన్‌జ్యోతి భీమాయోజన, సురక్ష భీమాయోజన, అటల్ పెన్షన్ యోజన పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు వాడుకోవాలని, బ్యాంకుల పేరుతో వచ్చే మోసపూరిత కాల్స్ నమ్మవద్దని సూచించారు. ఏటీఎం రూపే కార్డును సమయాన్ని ఆదా చేసుకోవాలని తెలిపారు. తెలంగాణ గ్రామీణ బ్యాంకులో ఇన్స్‌రెన్స్ తీసుకుని కొన్ని రోజుల క్రితం ప్రమాదవశాత్తు చనిపోయిన గన్నె సురేష్ కుటుంబసభ్యులకు 20 లక్షల రూపాయల ఇన్స్‌రెన్స్ చెక్కును ఆమె అందజేశారు. బ్యాంకు అధికారులు



పి.కిషోర్, మహేశ్వర్‌రెడ్డి, సోమ్‌నాథ్, వీరకుమార్, షాలి, సుబ్బారెడ్డి, సురేష్‌రెడ్డి, గోపి, ఆలీ, ఖాతాదారులు పాల్గొన్నారు.

# నేటి బాలలే రేపటి దేశ రక్షకులు

**–స్కూల్ డైరెక్టర్ అత్తెల్లి శశిపాల్‌రెడ్డి**



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 13): నేటి బాలలే రేపటి దేశ రక్షకులని సంస్కృతి ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్ అత్తెల్లి శశిపాల్‌రెడ్డి అన్నారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని పామెన వార్డు శివారులోని సంస్కృతి ఇంటర్నేషనల్ స్కూల్‌లో కమ్యూనిటీ హెల్పర్ ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు నిర్వహించారు. ఈసందర్భంగా చిన్నారులు ఉపాధ్యాయులు, వైద్యులు, నర్సులు, రైతులు, సైనికులు, పోలీస్ అధికారుల వేషాధారణలతో ఆకట్టుకున్నారు. ఈసందర్భంగా పాఠశాల డైరెక్టర్ శశిపాల్‌రెడ్డి మాట్లాడుతూ.... విద్యార్థుల్లో సామాజిక బాధ్యతభావం పెంపొందించడమే లక్ష్యమన్నారు. విద్యార్థులకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల భవిష్యత్తులో వారు అనుకునే లక్ష్యలకు చేరుకునే అవకాశం ఉంటుందన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా నేడు పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ రెహీనా తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

# నూతన వధూవరులకు కాంగ్రెస్ మాజీ ప్రజాప్రతినిధుల ఆశీస్సులు

- సుద్ధపల్లి రాములుయాదవ్ కుమార్తే వివాహానికి హైజరైన ఏఎమ్‌సి మాజీ చైర్మన్ బికెఆర్,నాయకులు
- నర్సాయపల్లి మొగిలమోని మల్లేష్‌యాదవ్ కుమార్తె వివాహానికి హాజరైన కొత్త పాండుగౌడ్,వివిధ ప్రాంతాల నాయకులు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 13): మాడ్గుల మండలం సుద్ధపల్లి గ్రామానికి చెందిన నకినమోని రాములుయాదవ్, పద్మ దంపతుల కుమార్తే డాక్టర్ శుభశ్రీ వివాహం సాయివరుణ్‌తో గురువారం మాల్ ఎస్.వి.ఆర్ ఫంక్షన్‌హాల్లో నిర్వహించగా ఈ కార్యక్రమానికి మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి, మాడ్గుల మాజీ ఎంపిటిసి సభ్యులు కొత్త పాండుగౌడ్, వివిధ పార్టీల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. బికెఆర్ తో పాటు నూతన వధూవరులను ఆశీర్వదించినవారిలో సుద్ధపల్లి మాజీ ఎంపిటిసి గ్యార వెంకటయ్య, వివిధ పార్టీల నాయకులు దేవరకొండ శ్రీనివాస్, కుమారాచారి, ఏటెల్లి శ్రీశైలం, రాములు తదితరులు ఉన్నారు. అదేవిధంగా మాడ్గుల మండలం నర్సాయపల్లికి చెందిన మొగిలమోని మల్లయ్యయాదవ్, పద్మ దంపతుల కుమార్తే శ్రీజ వివాహం శ్రీనుయాదవ్‌తో మధునాపూర్ గేట్ సమీపంలోని మొగుతాల యాదయ్యగార్డెన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రంగారెడ్డి, నల్లగొండ జిల్లాల్లోని వివిధ మండలాల మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి మాడ్గుల మాజీ ఎంపిటిసి సభ్యులు, కె.పి. డెవలపర్స్ అధినేత కొత్త పాండుగౌడ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వధూవరులను ఆశీర్వదించినవారిలో పాండుగౌడ్‌తో పాటు చింతపల్లి మాజీ ఎంపిపి కొండూరు భవానీపవన్‌కుమార్, యాచారం మాజీ జడ్పిటిసి కర్నాటి రమేష్‌గౌడ్, నర్సాయపల్లి మాజీ వార్డుసభ్యులు నర్సింగ్ గోవింద్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కడారి ముత్యాలుయాదవ్, దేవుని రాజుయాదవ్, మేరిగ జంగయ్య, కొత్త గౌతంగౌడ్, కడారి రమేష్‌యాదవ్, కడారి కృష్ణయ్యయాదవ్, కడారి కొండల్‌యాదవ్, కడారి రాంచంద్రియాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# కొత్తపేటకు బస్సు సౌకర్యం కల్పించాలని వినతి



కేశంపేట, మేజర్‌న్యూస్ (నవంబర్ 13): మహేశ్వరం ఆర్టీసీ డిపో నుంచి కేశంపేట మండలంలోని కొత్తపేట, సంగెం గ్రామాల మీదుగా షాద్‌నగర్ వరకు కొత్త బస్సును నడపాలని కోరుతూ గురువారం కొత్తపేట మాజీ సర్పంచ్ జగదీశ్వర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు డిపో మేనేజర్ లక్ష్మీసుధకు వినతిపత్రం అందజేశారు. కొత్తపేట నుంచి షాద్‌నగర్‌కు మరియు మహేశ్వరం తదితర ప్రాంతాలకు ఆర్టీసీ బస్సులు లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అధికారులు నూతనంగా బస్సును ఏర్పాటు చేస్తే ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని కోరారు. స్పందించిన డిపో మేనేజర్ తొందరలోనే బస్సును ఏర్పాటు చేస్తామని హామి ఇచ్చారని జగదీశ్వర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రంగు శంకర్, కడ్తాల శ్రీధర్‌లు పాల్గొన్నారు.

# “చురుగ్గా”నాలుగు లైన్ల రోడ్డు పనులు...

● సంవత్సరంలోగా రోడ్డు పనులు పూర్తి చేస్తాం.. ● అప్పా-మన్నెగూడ రోడ్డు పనులు పర్యవేక్షించిన.. ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



పూడూర్, మేజర్ న్యూస్, నవంబర్ (13): అప్పా-మన్నెగూడ వరకు జాతీయ రహదారి నాలుగు లైన్ల రోడ్డు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఆదేశించారు.గురువారం మండల పరిధిలోని కండ్లపల్లి గ్రామ సమీపంలో జరుగుతున్న పనులు ట్రయల్ రన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.సీఎం రేవంత్ రెడ్డి కార్యాలయం నుంచి కాంట్రాక్టర్లకు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశాలు ఇచ్చారని అన్నారు.రోడ్డు ప్రమాదాలు తగ్గాలంటే రోడ్డు మలుపులు లేకుండా సమాంతరంగా ఉండాలని స్థానికులు ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గత నెల 31న ఎన్.జి.టి కోర్టులో ఉన్న కేసును సీఎం రేవంత్ రెడ్డి చొరవతో ఎత్తివేసినట్లు తెలిపారు.785 కోట్ల రూపాయలతో నాలుగు లైన్ల జాతీయ రహదారిని నిర్మిస్తున్నట్లు తెలిపారు. నాలుగు లైన్ల రోడ్డు పనులు పూర్తి చేసి అప్పా నుంచి మన్నెగూడ వరకు ప్రమాదాల నివారణకు కృషి చేస్తామన్నారు.ఈనెల మూడవ తేదీన జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు ఏడు లక్షల రూపాయలు అందజేశామని తెలిపారు.

అనంతరం మెగా కన్స్ట్రక్షన్ జనరల్ మేనేజర్ సురేష్ మాట్లాడుతూ..ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి చొరవతో ఆయన డైరెక్షన్లో పనులు పూర్తి చేస్తామన్నారు.46 కిలోమీటర్ల రహదారి పనులు నాలుగు భాగాలుగా విభజించి 9-10 నెలలో పనులు పూర్తి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సురేందర్, డిసిసి ఉపాధ్యక్షులు రఘునాథరెడ్డి, డిసిసి జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్, డిసిసి ప్రధాన కార్యదర్శి షకీల్ అజీమ్ పటేల్, మాజీ సర్పంచులు శ్యామ్, అనంతరెడ్డి ,నాయకులు శ్యాంసుందర్ రెడ్డి ,అబ్బాస్ ఖాన్ ,శ్రీనివాస్ గుప్తా, ముక్కంటి భాస్కర్, అబ్రహం ,మాజీ కో- ఆప్షన్ సభ్యులు ఆయుబ్ ఖాన్, సొసైటీ డైరెక్టర్లు సురేష్, శ్రీశైలం, యాదగిరి ,పూర్ణచంద్ర రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళిక బద్దంగా తాండూరు ప్రాంతం అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లుద్దాం...

● తాండూరు ప్రాంతం అభివృద్దే తమ లక్ష్యం ● వివిధ శాఖల అధికారులతో సమీక్షా చేసిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



మ్యాప్‌లు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే.



అధికారులతో సమీక్షా చేస్తున్న ఎమ్మెల్యే

**తాండూరు, మేజర్ న్యూస్ (నవంబర్ 13):** తాండూరు నియోజకవర్గం అభివృద్దే ద్యేయంగా ప్రణాళిక బద్దంగా అభివృద్ధి ని ముందుకు తీసుకెళ్లుద్దాం అని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. అభివృద్ధిలో రాజీ పడకుండా అన్నీ రంగాలలో అభివృద్ధిని సాధిద్దాం అని ఆయన అన్నారు. హైదరాబాద్ నగరంలోని తన కార్యాలయంలో గురువారం నాడు నీటిపారుదల, ఆర్ అండ్ బి శాఖల అధికారులతో ఎమ్మెల్యే బుయ్యని సమీక్షా సమావేశం నిర్వహించారు. తాండూరు నియోజకవర్గంలో ఉన్న రోడ్లు, నీటి పారుదల ప్రాజెక్టు లల్లో జరుగుతున్న అభివృద్ధి తీరు తేన్నుల గురించి అధికారులతో చర్చించారు. తాండూరు నుండి వికారాబాద్ వరకు జరుగుతున్న ప్రధాన రోడ్డు పనుల్లో మరింత వేగం పెంచాలి అని ఎమ్మెల్యే అధికారులకు చెప్పారు. బషీరాబాద్ రోడ్డు తో పాటు ఇతర రోడ్ల అభివృద్ధిని వేగవంతం చేయాలి అని అన్నారు.ప్రాజెక్టులకు సంబంధించి ప్రణాళిక బద్దంగా ముందుకు సాగాలి అని అన్నారు. అభివృద్ధి పనులకు సంబంధించి అదనపు నిధులు తెస్తా అని పేర్కొన్నారు.అభివృద్ధి విషయం లో అధికారులు ఎవరు అశ్రద్ధ చేయవద్దు అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.గత పాలకులు ఇన్నాళ్లు గాలికి వదిలిన అభివృద్ధిని ఇప్పుడు అన్నీ రంగాల్లో అభివృద్ధిని సాధించి ప్రజలకు మేలు చేద్దాం అని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సమీక్ష్య సమావేశంలో వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే టిఆర్ఆర్...




**పరిగి. మేజర్ న్యూస్ (నవంబర్ 13).** పరిగి పట్టణంలో పరిగి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో మార్క్ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని పరిగి ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ టి.రాంమోహన్ రెడ్డి మాట్లాడుతూ...రైతులు ఆందోళన చెందవద్దని ప్రభుత్వం నిర్ణయించిన ధర ప్రకారమే కొనుగోలు జరుగుతుందని ఆయన హామీ ఇచ్చారు.రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని,దళారులను నమ్మి మోసపోవద్దని, రైతులందరూ పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించుకోవాలని, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను సద్వినియోగ చేసుకోవాలని కోరారు.

**కళ్యాణ లక్ష్మి & షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే టిఆర్ఆర్....**

పరిగి. పరిగి పట్టణంలోని ప్రజా భవన్ (ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం)లో పరిగి మండలానికి చెందిన 42 మంది లబ్ధిదారులకు రూ.42,04,872 విలువగల కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులను గురువారం పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు,స్థానిక నాయకులు పాల్గొన్నారు.



కళ్యాణ లక్ష్మీ షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే టీఆర్ఆర్.

## తాండూరు డీఎస్పీగా నర్సింగ్ యాదయ్య నియామకం..

● ఇక్కడి డీఎస్పీ బాల కృష్ణ రెడ్డి డీజీపీఆఫీస్‌కు అటాచ్

● నేడే, రేపో, బాధ్యతలు చేపట్టానున్న కొత్త డీఎస్పీ

**తాండూరు,మేజర్ న్యూస్ (నవంబర్ 13):** వికారాబాద్ జిల్లా తాండూరు డీఎస్పీగా కొత్తగా నర్సింగ్ యాదవ్‌ను నియమిస్తూ, ఇక్కడి డీఎస్పీగా ఉన్న బాల కృష్ణ రెడ్డిపై ప్రభుత్వం బదిలీ వేటు వేసింది. రాష్ట్ర పౌర సరఫరాల శాఖలోని విజిలెన్స్ విభాగంలో డీఎస్పీగా పనిచేస్తున్న నర్సింగ్ యాదయ్యను, నియమిస్తూ ఇక్కడ పనిచేస్తున్న బాల కృష్ణ రెడ్డినీ రాష్ట్ర డీజీపీ కార్యాలయానికి అటాచ్ చెస్తున్నట్లు డీజీపీ శివ దర్ రెడ్డి జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.బాల కృష్ణ రెడ్డిపై వివిధ అవినీతి ఆరోపణలు రావడం, రాష్టంలోనే తీవ్ర సంచలనం కలిగించిన లగచర్లలో అధికారులపై దాడి జరిగిన సంఘటనకు సంబంధించి కోర్టులో ఛార్జిషిట్ వేయడంలో నిర్లక్ష్యం, తదితర వాటిపై బదిలీ వేటు వేసినట్లు ప్రచారం సాగుతుంది.బాల కృష్ణ రెడ్డి 2023ఫిబ్రవరి 16న తాండూరు డీఎస్పీగా బాధ్యతలు చేపట్టారు. అంటే ఇరవై ఒక్క నెలల పాటు విధులు నిర్వహించారు. ఇదిలా ఉండగా తాండూరు పోలీస్ సబ్ డివిజన్‌లో పనిచేస్తున్న కొందరి అధికారులపై కూడా అవినీతి ఆరోపణలు రావడంతో పోలీస్ పెద్దలు సీరియస్‌గా ఉన్నట్లు తెలుస్తుంది.. అక్రమ ఇసుక వ్యవహారం, సివిల్ కేసుల్లో జోక్యం, అక్రమ రేషన్ సరఫరా లో నెల మామూళ్లు తీసుకోవడంతో లోకల్ అధికారులపై పిర్యాదులు ఉన్నాయి.

## రైతు కుటుంబాలకు అండగా ఉంటాం.. పిఏసిఏస్ చైర్మన్ కనకం మొగులయ్య



**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (నవంబర్ 13)** రైతు కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని పిఏసిఏస్ చైర్మన్ కనకం మొగులయ్య పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని సాల్వీడ్ గ్రామంలో రంగి నర్సమ్మ మృతి చెందడంతో మృతురాలికి పిఏసిఏస్‌లో సభ్యత్వం ఉండడంతో అంత్యక్రియలు నిమిత్తం పిఏసిఏస్ డైరెక్టర్ కొండయ్య గౌడ్ ఆధ్వర్యంలో రూ.9వేలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాలయ్య, డీలర్ లక్ష్మయ్య, శ్రీనివాస్ గౌడ్, నర్సింలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన గృహ నిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ పి.వి. గౌతమ్...



ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణ పనులను పరిశీలిస్తున్న గృహ నిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ పి.వి. గౌతమ్.

**పరిగి. మేజర్ న్యూస్ (నవంబర్ 13)** పరిగి పట్టణ కేంద్రంలో ఇందిరమ్మ గృహ నిర్మాణాలను గురువారం గృహ నిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ పి.వి.గౌతమ్ పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడారు. త్వరితగతిన నిర్మాణ పనులు పూర్తి చేసుకోవాలని సూచించారు.వీరితో పాటు జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి పాల్గొన్నారు.



## పనికి వెళ్లిన యువతి అదృశ్యం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (నవంబర్ 13):పనికి వెళ్తున్నానని చెప్పి ఇంటి నుండి బయటికి వెళ్లిన యువతి అదృశ్యమైన సంఘటన పహాడి షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన ఉషా దేవి బీర్బల్ దాస్ జీవనోపాధి కోసం జార్ఖండ్ రాష్ట్రం నుండి బాలాపూర్ మండలం, శ్రీరామ కాలనీకి వలస వచ్చి కుర్కురే కంపెనీలో పని చేస్తున్నారు. వారికి ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. వారి కుమార్తె ఖుషి కుమారి (21) కూడా వారితోపాటు కుర్కురే కంపెనీలో పని చేస్తుంది. అయితే ఈనెల 13న గురువారం ఉదయం 11గంటలకు వారి కుమార్తె పనికి వెళ్తున్నానని చెప్పి, ఇంటి నుండి వెళ్లి తిరిగి రాలేదు. దీంతో వారి కుమార్తె గురించి చుట్టుపక్కల ప్రాంతాలలో, బంధువుల వద్ద వెతికిన ఆచూకీ లభించలేదు. వారి కుమార్తె హిందీ భాష మాత్రమే మాట్లాడుతుందని, అయితే తన కుమార్తెను మణిస్, రేతిష్ అనే వ్యక్తులు తీసుకెళ్లి ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేస్తూ, ఉషాదేవి బీర్బల్ దాస్ పహాడి షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## భూముల పరిరక్షణలో జీపీవోలు కీలక పాత్ర పోషించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి





కందుకూరు, మేజర్‌న్యూస్(నవంబర్ 13): ప్రభుత్వ భూముల పరిరక్షణలో గ్రామ పాలన అధికారులు కీలక పాత్ర పోషించాలని రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) కందుకూరి చంద్రారెడ్డి సూచించారు. గురువారం కందుకూరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని గ్రామపాలన అధికారులకు రెవెన్యూ చట్టాలపై అవగాహన సదస్సు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ..ప్రభుత్వ భూములను ఎవరైనా ఆక్రమిస్తే వెంటనే పై అధికారుల దృష్టికి తీసుకరావాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థను గాడిలో పెట్టడంతో పాటు గ్రామ స్థాయిలో బలోపేతం చేయడానికి గ్రామ పాలన అధికారులను నియమించారని అన్నారు. దీనికి తగ్గట్టుగా జీపీవోలు పని చేసి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని సూచించారు. సమావేశంలో పాల్గొన్న ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి గ్రామపాలన అధికారులకు రెవెన్యూ చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో తహసీల్దార్ కె.గోపాల్, నాయబ్ తహసీల్దార్‌లు బి.రాజు,కె.శేఖర్‌లు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే, మాజీ ప్రజాప్రతినిధులు



కడ్తాల్, మేజర్‌న్యూస్ (నవంబర్ 13): కడ్తాల్ మండలం మైసిగండి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నేత జఠావత్ జవహర్‌లాల్ నాయక్, ప్రేమ దంపతుల కుమారుడు సుమన్‌నాయక్ వివాహం గురువారం మైసిగండి యం.జి.ఆర్ గార్డెన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, కడ్తాల్ మాజీ జడ్‌పిటిసి జర్పుల దశరథ్‌నాయక్, కడ్తాల్ మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి, కర్కల్‌పహాడ్ మాజీ ఎంపిటిసి సభ్యులు పాత్లావత్ లచ్చిరాంనాయక్, ఏఎమ్‌సి వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ మాదారం శేఖర్‌గౌడ్, యువజన కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు కేతావత్ హీరాసింగ్‌నాయక్, మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు హాజరయ్యారు. ఈసందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి జవహర్‌లాల్ నాయక్ దంపతులను, నూతన వధూవరులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆయిల్ల శ్రీనివాస్‌గౌడ్,గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, యాట నర్సింహ్మాముదిరాజ్, తులసీరాంనాయక్ పాల్గొన్నారు.

## నిరుపేదల ఆరోగ్యానికి ఆర్థిక సహాయం సి ఎం రిలీఫ్ ఫండ్...

### ▶▶ బడుగు బలహీన వర్గాల ఆశజ్యోతి మన సి ఎం, ఎమ్మెల్యే శంకర్.. ▶▶ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు...



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( నవంబరు: 13): గురువారం నాడు షాద్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లేడు- చౌదరి గూడెం మండల పరిధిలో నీ గ్రామాల నీరు పేద ల ఆరోగ్యానికి సి ఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే శంకరన్న చేతుల మీదుగా పంపిణీ చేసినట్టు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజుతెలిపారు. చౌదరి గూడెం మండ లానికీ 2 లక్ష ల 86 వేల 500 రూపాయల చెక్కులను ఎమ్మెల్యే శంకరన్న చేతుల మీదుగా పంపిణీ చేశారు అని ఆయన అన్నారు. రాజు మాట్లాడుతూ మండలములో బీద కుటుం బాలు ఎదుర్కొంటున్న వారి వారి ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేస్తూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాయ నిధి ద్వారా గురువారం నాడు ఉదయం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో చెక్కులను పంపిణీ చేసినట్టు రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ బి సి సెల్ అధ్యక్షుడు చంద్రశేఖర్, రాష్ట్ర ఎస్సీ సెల్ జాయింట్ కన్వీనర్ అశోక్, మండల యూత్ అధ్యక్షుడు కుమార్, మాజీ ఎం పి టి సి సత్యనారాయణ రెడ్డి, గనాపుర్ మాజీ సర్పంచ్ శివ మౌళి, నర్సింలు, వెంకటేశ్ యాదవ్, తూం పల్లి బోయ రామచంద్రయ్య, నవీన్ గౌడ్, యాదగిరి గౌడ్, భాస్కర్ గౌడ్, మోహన్, బొమ్మగల్ల వెంకటేశ్, వీరన్న పెట్ యాదగిరి, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## ఇర్విన్ రోడ్డు మరమ్మతులు చేయాలని ఎమ్మెల్యేకు వినతి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (నవంబర్ 13) ఆమనగల్లు మండలంలోని జంగారెడ్డిపల్లి గ్రామం నుండి మాడుగుల మండలం చంద్రాయన్ పల్లి వరకు రోడ్డు మరమ్మతులు చేపట్టి డబుల్ బిటి రోడ్డు గా మార్చాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి పిఎసిఎస్ వైస్ చైర్మన్ సత్యనారాయణ, వివిధ గ్రామాల నాయకులు గురువారం విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్డు అధ్వానంగా మారి ప్రమాదాలు జరుగుతున్నాయని, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. ఈ రోడ్డు 10 గ్రామాల ప్రజలకు వెళ్లే ప్రధానరహదారి కావడంతో పాటు మూడు జిల్లాలను, మూడు మండలాలను, రెండు జాతీయ రహదారులను అనుసంధానం చేసే రహదారి అని వారు చెప్పారు. ప్రజలు, ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వెంటనే నిధులు మంజూరు చేసి రోడ్డును డబుల్ బీటీ రోడ్డుగా మార్చాలని ఎమ్మెల్యేకి ఇచ్చిన వినతిపత్రంలో వారు కోరారు.

## స్వచ్ఛందంగా వయోజనులకు నోట్ పుస్తకాలు అందజేత



కందుకూరు, మేజర్‌న్యూస్(నవంబర్ 13):ఉల్లాస్ ( వయోజన)విద్య కార్యక్రమంలో భాగంగా వయోజనులకు గ్రామస్తులు దంతోజు జ్ఞానేశ్వర్ చారీ తన సొంత డబ్బులతో నోట్ పుస్తకాలను అందించారు. గురువారం మండలంలోని బేగంపేట్ గ్రామంలో ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా ఎంఈవో నర్సింహ పాల్గొని మాట్లాడుతూ...విద్యా వాలంటరీలు స్వచ్ఛందంగా వయోజనులకు చదవడం, రాయడం నేర్పించడంతో రోజువారి కార్యకలాపాలలో ఎక్కడ కూడ మోసం జరకుండా ఉంటుందని తెలిపారు.అందరు అక్ష్యరాస్యులు అవ్వాలని ఈసందర్భంగా తెలియజేశారు. వీఏవో సర్వస్వతీ,సూపర్‌వైజర్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## భారత నిఘా వ్యవస్థలు ఎంచేస్తున్నాయి?

### కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు రాచమల్ల సురేష్

శంషాబాద్, మేజర్ న్యూస్ (నవంబర్ 13) : డిల్లీ ఎర్ర కోట పేలుడుపై కాంగ్రెస్ పార్టీ నాయకులు రాచమల్ల సురేష్ తనదైన శైలిలో స్పందించారు. భారత దేశంలో మొన్న జరిగిన ఆపరేషన్ సంధూర్ జరిగిన నాటి నుంచి నేటి వరకు భారత నిఘా వ్యవస్థలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతో ఉంది అందుకు నేడు డిల్లీలో అతిపెద్ద పేలుడు ఉగ్రవాదుల పిరికిపంద చర్య అన్నారు. ఈసారి పాకిస్తాన్ ఉగ్రం సంస్థల్లో వనుకు పుట్టె వరకు దెబ్బ కట్టాలని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో భారత దేశంలో ప్రజలు ఎకధాటిగా ప్రభుత్వానికి మద్ధతుగా నిలుస్తారని రాచమల్ల సురేష్ అన్నారు. ఇంటలిజెన్స్ సంస్థలు ఇప్పుడు ఎంచేస్తున్నాయి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ పేలుడుకు కారకులను చట్టరీత్యా కఠిన ఉరిశిక్ష అమలు చేయాలని భారత ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

## ఆర్జీఐఏలో అతిపెద్ద కార్గో విమానం ల్యాబ్



శంషాబాద్, మేజర్ న్యూస్ (నవంబర్ 13) : ప్రపంచంలోని అత్యంత శక్తివంతమైన కార్గో విమానాల్లో ఒకటైన ఆంటోనోవ్ ఏఎన్-124 రుస్లాన్ మళ్లీ ఆర్జీఐఏలో ల్యాండ్ అవ్వడంతో విమానాశ్రయం మొత్తం ఒక్కసారిగా చురుగ్గా మారింది. ఈ భారీ ఇంజినీరింగ్ అద్భుతం ప్రతి సారి వచ్చేటప్పుడు, దాని సామర్థ్యాన్ని మాత్రమే కాదు, అతిపెద్ద మరియు ప్రత్యేక కార్గోను నిర్వహించగల ఆర్జీఐఏ నైపుణ్యాన్ని కూడా నిరూపిస్తుంది. ఆధునిక సౌకర్యాలు, బలమైన కార్గో వ్యవస్థతో, ప్రపంచంలో అత్యంత క్లిష్టమైన రవాణా అవసరాలను కూడా సులభంగా అందించడానికి మేము ఎప్పుడూ సిద్ధంగా ఉంటాం.ఆంటోనోవ్ విమానం వస్తుందంటే ఆర్జీఐఏలో ఎప్పుడూ ఒక ప్రత్యేక ఉత్సాహమే ఉంటుంది. దాన్ని మళ్లీ స్వాగతించడం నిజంగా ఆనందంగా ఉంది.

## ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

### -వెల్స్పున్ ఫౌండేషన్ సీఎస్ఆర్ హెడ్ కె.సురేఖ



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 13): ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని వెల్స్పున్ ఫౌండేషన్ సీఎస్ఆర్ హెడ్ కె.సురేఖ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని చేవెళ్ల,మల్కాపూర్ వార్డుల్లో వెల్స్పున్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పడాల చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో గర్భిణీ స్త్రీలకు, మహిళలకు, చిన్న పిల్లల తల్లులకు ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని సూచించారు. రొమ్ము క్యాన్సర్, గర్భాశయం ముఖద్వార క్యాన్సర్, పరిశుభ్రత ఆరోగ్య విషయాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా తెలంగాణ మోడల్‌స్కూల్, కస్తూర్భాగాంధీ పాఠశాలల విద్యార్థులకు కిషోర బాలికలకు వ్యక్తిగత పరిశుభ్రత, పోషకాహారం, ఆరోగ్య సంబంధిత అంశాలపై శిక్షణ నిర్వహించారు. ఈకార్యక్రమం ప్రాజెక్టు మేనేజర్ భద్రయ్య,పీసీటీ, వెల్స్పున్ సిబ్బంది పాల్గొన్నారు.

# పదోన్నతి బదిలీపై వెళుతున్న ఎంపీఓ ఇంచార్జ్ ఎంపీవో ఆనంద్ రావుకు ఘనంగా ఆత్మీయ వీడ్కోలు సమావేశం

- ముఖ్య అతిథిగా మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా
- పదవులు తాత్కాలికం, ప్రజాసేవే శాశ్వతం
- కల్వకుర్తి మండల ప్రజా పరిషత్ సూపరింటెండెంట్ గాలి యాదయ్య



**యాలాల, మేజర్ న్యూస్ (నవంబర్ 13):** ప్రతీ ఉద్యోగికి బదిలీ సాధారణమని మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీవోగా పనిచేసి కల్వకుర్తి పట్టణనికి పదోన్నతిపై బదిలీ అయినా ఇంచార్జ్ ఎంపీవో ఆనంద్ రావు కార్యదర్శులు ఘనంగా శాలువాలు,జ్ఞాపికలతో సన్మానించారు.పలువురు కార్యదర్శులు మాట్లాడుతూ...విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించారని ఎంపీవో సేవలు మరువలేనివని కొనియాడారు.బదిలీపై వెళ్లిన చోట ఇదే తీరులో పనిచేయాలన్నారు. గత మూడు సంవత్సరాలుగా మండల ఎంపీవోగా సేవలందించిన గాలి యాదయ్య కల్వకుర్తి పట్టణనికి బదిలీపై వెళ్లిన ఎంపీవో గాలి యాదయ్యకు ఆత్మీయ వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో మండల స్థాయి నాయకులు ప్రజాప్రతినిధులు హాజరై ఇంచార్జ్ ఎంపీవో ఆనంద్ రావుతో ఉన్న సంబంధాన్ని ఆయన మండల అభివృద్ధి కోసం కృషి చేసిన విధానాన్ని గుర్తు చేసుకున్నారు.ఈ సమావేశానికి మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ... ఎంపీవోగా పదవి బాధ్యతలు చేపట్టినప్పటి నుండి వృత్తిలో నిమగ్నమై యాలాల మండల అభివృద్ధి కొరకు ఎంపీవోకు ప్రభుత్వం ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్లు ప్రజాపాలన దరఖాస్తులు ఏ కార్యక్రమం ఇచ్చిన యాదయ్య క్రమశిక్షణతో కృషి చేశారని అన్నారు.కిందిస్థాయి ఉద్యోగుల పట్ల ప్రేమాభిమానాలు చూపుతూనే వృత్తి విషయంలో మాత్రం కచ్చితంగా వ్యవహరించేవారని గుర్తు చేశారు.ఇలాంటి అధికారి బదిలీపై వెళ్లడం బాధాకరంగా ఉన్నప్పటికీ ప్రభుత్వ ఉద్యోగంలో బదిలీలు తప్పవని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా,కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు భీమయ్య మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొగులయ్య,హాజీపూర్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ దేవనూర్ కృష్ణ అధికారులు యాలాల ఎమ్మార్వో వెంకటస్వామి డిప్యూటీ ఎమ్మార్వో కిరణ్ ఆర్ఐ వేణు శివచరణ్ విజయ్ కార్యదర్శిల అధ్యక్షులు వెంకటప్ప,శ్రీనివాస్, ఆంజనేయులు గౌడ్,రామదేవి సుధాకర్,తరకచారి తదితర గ్రామాల కార్యదర్శులు,టెక్నిక్ అసిస్టెంట్ లు,తదితరులు పాల్గొన్నారు.



# హైడ్రా అధికారుల తీరుపై న్యాయపోరాటం ప్రారంభిస్తాం : రైతు కౌశిక్ రెడ్డి



**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (నవంబర్ 13) :** హైకోర్టు ఆదేశాలను పక్కనబెట్టి హైడ్రా అధికారులు అక్రమ కూల్చివేతల పేరుతో రైతులపై అన్యాయానికి పాల్పడుతున్నారని ప్రతాప్ సింగారం గ్రామానికి చెందిన రైతు మలిపెద్ది కౌశిక్ రెడ్డి ఆరోపించారు. గురువారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ పోచారం మున్సిపాలిటీ పరిధిలోని ప్రతాప్ సింగారం రెవెన్యూ సర్వే నంబర్లు 315, 316ల్లో తమ తండ్రి మలిపెద్ది మధుసూదన్ రెడ్డి పేరుపై 6 ఎకరాలు 14 గుంటల వ్యవసాయ భూమి ఉందని తెలిపారు. అయితే సర్వే నంబర్ 317లో తమకు ఎలాంటి యాజమాన్య హక్కులు లేవని స్పష్టం చేశారు. అయినప్పటికీ హైడ్రా అధికారులు ఎలాంటి స్థల పరిశీలన లేకుండా, విచారణ జరపకుండా అక్రమంగా తమ భూమిలోకి ప్రవేశించి కంపౌండ్ వాల్ కూల్చివేసి, డ్రిప్ ఇరిగేషన్ వ్యవస్థను ధ్వంసం చేసి, మామిడి, నిమ్మ తదితర పంటలను నాశనం చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇది రైతు కుటుంబానికి తీవ్ర ఆర్థిక నష్టం కలిగించిందని తెలిపారు. సర్వే నంబర్లు 315, 316, 317లలో తప్పుడు ప్లాట్లు చూపిస్తూ యాజమాన్య హక్కులను క్లెయిమ్ చేస్తున్న భూఅక్రమణదారులపై ఎఫ్ఆర్ఐ నమోదయ్యాయని ఆయన వివరించారు. హైడ్రా అధికారులు హైకోర్టు ఆదేశాలను ఉల్లంఘించారని, ఈ విషయంపై అవమానార్హత చర్యలు తీసుకునేందుకు న్యాయపోరాటం ప్రారంభిస్తామని కౌశిక్ రెడ్డి స్పష్టం చేశారు.

# వరి ధాన్యం కొనుగోలుకు మల్లారెడ్డి శ్రీకారం

- రైతులకు యంయస్పీ భరోసా
- పారదర్శక కొనుగోలు ప్రక్రియకు అధికారులు హామీ



**శామిర్ పేట, మేజర్ న్యూస్ (నవంబర్, 13):**
మేడ్చల్ నియోజకవర్గంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ప్రారంభించారు. తూంకుంట మున్సిపాలిటీ పరిధిలోని శామీర్‌పేట్, అలియాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని అలియాబాద్, మూడు చింతలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని జగన్‌గూడ ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాలు గురువారం ప్రారంభం కావడంతో రైతులకు సౌకర్యం కలిగింది.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్, జిల్లా ఆర్టీఏ సభ్యుడు భీమిడి జైపాల్ రెడ్డి,డీసీఎమ్మెస్ వైస్ చైర్మన్ రామిడి మధుకర్ రెడ్డి, వైస్ చైర్మన్ మేకల ఐలయ్య యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తుంకి బిక్షపతి, సొసైటీ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ,..
రైతుల వరి ధాన్యాన్ని ఎటువంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేయటానికి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని తెలిపారు. రైతులకు కనీస మద్దతు ధర పూర్తిగా అందేలా తేమ శాతం పరిశీలన నుండి తూకం వరకు ప్రతి దశలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. కొనుగోలు కేంద్రాల్లో రవాణా, బ్యాగుల సరఫరా, గోదాం సదుపాయాలపై ప్రత్యేక పర్యవేక్షణ ఉంటుందని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గ ఏ%-%బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జిడిపల్లి వేణుగోపాల్ రెడ్డి, మూడు చింతలపల్లి మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు దోసకాయల వెంకటేష్, అలియాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుంకి రమేష్, అనుబంధ సంఘాల అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, అధికారులు, స్థానిక రైతులు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ పనులపై పారదర్శకంగా సామాజిక తనిఖీ




**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (నవంబర్ 13)** కుల్కచర్ల మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనులపై 2024-25 సంవత్సరానికి సంబంధించి సామాజిక తనిఖీ ప్రజా వేదికను గురువారం డిఆర్డిఓ శ్రీనివాస్, ఏపీడి సరళ కుమారి ఆధ్వర్యంలో తనిఖీ నిర్వహించారు. 2024ఏప్రిల్1 నుంచి 2025 మార్చి 31 వరకు మండలంలో చేపట్టిన వివిధ పనులపై నివేదికలను చదివి వినిపించారు. మండలంలో మొత్తం రూ.13,14,77,452 కోట్లు ఖర్చు జరిగినట్లు అధికారులు తెలిపారు. మండలంలో మొత్తం 38,000 పెనాల్టీ విధించారు. మొత్తం మండల వ్యాప్తంగా 1,35,614 రూపాయలు రికవరీ చేయాల్సిందిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామకృష్ణ నాయక్, ఏపీవో చంద్రశేఖర్, మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్, పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, డిసిసి ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తాండూరులో కార్డన్ సెర్చ్ ప్రోగ్రామ్...

## సరైన పత్రాలు లేని బైక్‌లు, ఆటోలు స్వాధీనం



తాండూరులో కార్డెన్ సెర్చ్ చేస్తున్న పోలీస్‌లు.

తాండూరు ,మేజర్ న్యూస్ (నవంబర్ 13):తాండూరు పట్టణంలోని మాణిక్ నగర్ కాలనిలో గురువారం నాడు సాయంత్రం తాండూరు టౌన్ పోలీస్ లు కార్డెన్ సెర్చ్ ప్రోగ్రామ్ నిర్వహించారు. జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి, తాండూరు డీఎస్పీ బాల కృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో టౌన్ సీఐ సంతోష్ కుమార్, రూరల్ సీఐ నగేష్‌లు ఈ ప్రోగ్రామ్‌లో పాల్గొన్నారు ఇద్దరు సీఐ ల తో పాటు నలభై మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా సరైన పత్రాలు లేకుండా ఉన్న 44మోటార్ సైకిల్స్, రెండు ఆటోలను పోలీస్‌లు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా సీఐలు సంతోష్ కుమార్, నగేష్‌లు మాట్లాడుతూ.... ప్రజల్లో ధైర్యం పెంచేందుకే తరచుగా కార్డెన్ సెర్చ్ ప్రోగ్రామ్స్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అసాంఘిక కార్యక్రమాలకు చెక్ పెట్టాలి అని అన్నారు.ప్రతి ఒక్కరు పోలీస్‌లకు సహకరించాలి అని వారు కోరారు.

# కరణ్ కోట్ జెడ్పిహెచ్ఎస్ హైస్కూల్‌లో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్...



**తాండూర్ రూరల్ ,మేజర్ న్యూస్ (నవంబర్ 13):** విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అందించడం తోపాటు నాణ్యమైన విద్యను బోధించాలని తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ సూచించారు. గురువారం ఆయన తాండూరు మండల పరిధిలోని కరన్ కోట్ జెడ్పిహెచ్ఎస్ హై స్కూల్ ను ఆకస్మిక తనిఖీ చేశారు.స్కూల్లోని మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. పాఠశాల ఆవరణలోని క్లాస్ రూమ్, వంట గదులను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం సక్రమంగా మెనూ ప్రకారం అందిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... విద్యార్థులకు ప్రభుత్వం అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తుందని ,విద్యార్థులకు నాణ్యమైన బోధనతో పాటు మధ్యాహ్న భోజనాన్ని మెనూ ప్రకారం అందించాలని సూచించారు.టెన్త్ క్లాసులో విద్యార్థుల ఉత్తీర్ణత శాతం అధికంగా రావాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ తారా సింగ్, ఎంఈఓ వెంకటయ్య గౌడ్, ఎంపీడీవో సుదర్శన్ రెడ్డి, హై స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# దేవాదాయ భూముల్లో విస్తృతంగా మట్టి దోపిడి..!

- అధికారుల మౌనమే అనుమానాస్పదం
- వేల ట్రిప్పుల మట్టి అక్రమ రవాణా
- జిల్లా ఉన్నతాధికారులు తక్షణ చర్యలు చేపట్టాలి



**మేడ్చల్,మేజర్ న్యూస్, (నవంబర్ 13):** ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని రావల్‌కోల్ గ్రామ రెవెన్యూ సర్వే నంబర్ 290లో ఉన్న ప్రభుత్వ దేవాదాయ భూముల్లో భారీ స్థాయిలో అక్రమ మట్టి తవ్వకాలు కొనసాగుతున్నాయి. ప్రతిరోజూ ట్రిప్పర్లతో భారీగా మట్టిని తవ్వి గుండ్లపోచంపల్లి, గండి మైసమ్మ, కొల్తూరు మరియు ఇండస్ట్రియల్ ఏరియాలకు తరలిస్తూ కొందరు వ్యక్తులు కోట్ల రూపాయలు దండుకుంటున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామం కళ్ల ముందే జరుగుతున్న ఈ అక్రమ తవ్వకాలపై కిందిస్థాయి అధికారులు చలనం లేకపోవడం తీవ్ర అనుమానాలు రేకెత్తిస్తోంది. ప్రభుత్వ అసైన్ భూముల్లో జరుగుతున్న ఈ మట్టి దోపిడీ కారణంగా పరిసర ప్రాంతాల్లోని చెట్లు నాశనమవుతుండగా, సహజ వాతావరణం కూడా దెబ్బతింటోందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.ఇప్పటికే వేల ట్రిప్పుల మట్టి అక్రమంగా తరలించబడిందని, రావల్‌కోల్ దేవాదాయ భూములు మట్టి మాఫియాకు "కేరాఫ్ అడ్రస్" గా మారిపోయాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. చుట్టుపక్కల కొండలతో కూడిన ఈ ప్రాంతాన్ని లక్ష్యంగా చేసుకుని కొందరు స్వార్థపరులు ఇష్టారాజ్యంగా మట్టి దోపిడీ చేస్తున్నారని, దీనిపైజిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.






## ఈ నెల 15 వరకు జరుగనున్న జాతీయ లోక్

# అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

- రాజీ మార్గమే.. రాజ మార్గం
- రాజీపడడానికి అవకాశం ఉన్న అన్ని కేసులలో కక్షిదారులు రాజీ పడవచ్చు
- జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి

**వికారాబాద్‌జిల్లా ప్రతినిది, మేజర్‌న్యూస్ (నవంబర్ 13):** ఈ నెల 15 వరకు జరుగనున్న జాతీయ లోక్-అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పి కె. నారాయణరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. క్షణికావేశంలో చేసిన తప్పులను సరిదిద్దుకోవాడానికి లోక్-అదాలత్ అనేది ఒక మంచి అవకాశం, అనవసర గొడవలకు పోయి జీవితాలను ఇబ్బందులపాలు చేసుకోకూడదని అన్నారు. జిల్లా వ్యాప్తంగా నమోదైన, చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న, రాజీ కుదుర్చుకోవడానికి అవకాశం ఉన్న అన్ని కేసులలో కక్షిదారులు రాజీపడేలా లోక్ అదాలత్ దోహదపడుతుందని, ఈ నెల 15వ తేది వరకు జరగనున్న జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని కక్షిదారులకు సూచించడం జరిగింది. రాజీ పడదగిన కేసులు, క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన కేసులు, వైవాహిక జీవితం సంబంధిత కేసులు, బ్యాంకు రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ వంటి కేసుల్లో ఇరువర్గాల



సమ్మతితో రాజీకి కుదుర్చుకోవడానికి అవకాశం ఉంటుంది అన్నారు. సైబర్ నేరాలకు సంభందించి, బాధితులు కోల్పోయిన డబ్బులు త్వరగా భాదితులకు అందే విధంగా చూడాలని, 25 వేల రూపాయల కంటే తక్కువ డబ్బు కోల్పోయిన కేసులలో లోక్-అదాలత్ ద్వారా ఫిర్యాదు చేసుకొని, ఎఫ్ఐఆర్ లేకుండానే రీఫండ్ ప్రక్రియా చేసుకోవచ్చని అన్నారు. జాతీయ లోక్ అదాలత్ విజయవంతం అయ్యేలా అధికారుల నుండి కానిస్టేబుల్ వరకు ప్రతి ఒక్కరు భాద్యత యుతంగా వ్యవహరించి, రాజీ పడదగిన అన్ని కేసులలో ఇరువర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించి, వీలైనన్ని ఎక్కువ కేసులు రాజీపడేలా చూడాలన్నారు. జాతీయ లోక్-అదాలత్ ద్వారా సత్వర పరిష్కారం జరుగుతుందని అవగాహన కల్పించాలని సూచించారు.

## ధారూర్ మెథడిస్ట్ జాతరలో

# బాంబ్-డాగ్ స్క్వాడ్ తనిఖీలు

- జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 13):** ధారూర్ గ్రామంలో నవంబర్ 11వ తేదీ నుండి 16వ తేదీ వరకు జరుగనున్న ప్రసిద్ధ మెథడిస్ట్ జాతరకు వచ్చే భక్తుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి తెలిపారు. ఎస్పీ ఆదేశాల మేరకు, ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా జిల్లా బాంబ్ డిటెక్టివ్ - డిస్పోజల్ టీమ్ డాగ్ స్క్వాడ్ టీమ్ అధికారులు జాతర ప్రాంగణంలో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, వారి భద్రతను పటిష్టం చేయడానికి పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ వివరించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడైనా అనుమానస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపించినా, వెంటనే డయల్ 100కి కాల్ చేసి పోలీసులకు తెలియజేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# తేమ పేరుతో రైతులను ఇబ్బందులు పెట్టొద్దు

## ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**ఆమనగల్లు, మేజర్ న్యూస్ (నవంబర్ 13)**

తేమ శాతం పేరుతో పత్తి రైతులను ఇబ్బందులకు గురి చేయ వద్దని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సూచించారు. గురువారం మండలంలోని పోలేపల్లి గేట్ వద్ద శ్రీఅభిషేక్ పత్తి మిల్లులో పత్తి కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ చైర్మన్ యాట గీతా నరసింహ, వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డిల తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అకాల వర్షాలతో పత్తి రైతులు భారీగా నష్టపోయారని వారిని ఆదుకునేందుకు సీసీఐ ద్వారా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు.పత్తి రైతులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం పటిష్ట కార్యాచరణను అమలు చేస్తుందని చెప్పారు. తేమశాతం గుర్తించేందుకు వ్యవసాయ అధికారుల వద్ద యంత్రాలు ఏర్పాటు చేశామని రైతుల పొలాల వద్ద తేమ శాతం పరిశీలించేలా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు.

అదే సమయంలో ఆన్ లైన్ లో స్లాట్ బుకింగ్ పై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. సీసీఐ కొనుగోలు కేంద్రాల వద్ద వచ్చే అభ్యంతరాలను పరిష్కరించేందుకు స్థానిక అధికారులతో కమిటీ ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. రైతులు తాము పండించిన పత్తిని కొనుగోలు కేంద్రాలలో విక్రయించి గిట్టుబాటు ధర పొందాలని కోరారు. పత్తి రైతులకు నష్టం చేయాలని చూసే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ సత్య నారాయణ, మార్కెట్ డైరెక్టర్లు వసుపుల శ్రీశైలం, రమేష్ గౌడ్, జంగయ్య గౌడ్, యాదయ్య, శ్యాంసుందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహ,నాయకులు బలరాం, జగన్, రమణారెడ్డి, విజయ్, శ్రీకాంత్, ప్రసాద్, బాబా, మహేష్, కృష్ణ నాయక్, ఫరీద్, సిపిఓ రాజు, మార్కెట్ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, మిల్లు యజమాని అనంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే.



పత్తిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే, నాయకులు, అధికారులు.

# అర్హులందరికీ పింఛన్లు

## : సెర్ప్ డైరెక్టర్ గోపాల్‌రావు



**రంగారెడ్డి, మేజర్ న్యూస్ (నవంబర్ 13) :** అర్హులైన వారందరికి పింఛన్లు అందించాలని సెర్ఫ్-పెన్షన్ డైరెక్టర్ గోపాల్‌రావు అన్నారు. డీఆర్‌డీఏ పీడి శ్రీలత ఆధ్వర్యంలో గురువారం శ్రీ ఇందు కళాశాలలో సామాజిక పింఛన్లపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శులకు, వార్డు ఆఫీసర్లకు (ఎన్ఎఫ్‌బిఎస్) నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ పథకంపై అవగాహన కల్పించారు. నడవలేని వృద్ధులకు, దివ్యాంగులకు ఇంటి వద్దకు వెళ్లి సామాజిక పింఛన్లు పంపిణీ చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ ఈసీవో కృష్ణారెడ్డి, అదనపు పీడి సుభాషిణి, పీఈ చంద్రశేఖర్, ఈవో శారద, ఏపీవో పద్మావతి, డీపీఎం విజయక్ష, తదితరులు పాల్గొన్నారు.



# బ్యాంక్ ఆఫ్ బరోడాలో శిక్షణార్థుల నియామకం

- యువత తప్పక సద్వినియోగం చేసుకోవాలి
- ఎం. రాధిక - జిల్లా ఉపాధి కల్పన అధికారి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(నవంబర్,13):
బ్యాంక్ ఆఫ్ బరోడా అప్రెంటిస్ ఆక్ట్-1961 ప్రకారం శిక్షణార్థుల నియామకానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మేడ్చల్ జిల్లా ఉపాధి కల్పన అధికారిణి ఎం. రాధిక ఒక ప్రకటనలో గురువారం తెలిపారు. ఈ నెల 14 నుంచి వచ్చే నెల వరకు ఆన్లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ కొనసాగుతుందని ఆమె వెల్లడించారు. తెలంగాణలోని యువ గ్రాడ్యుయేట్లకు ఇది అరుదైన ఉపాధి-శిక్షణ అవకాశం అని రాధిక పేర్కొన్నారు.

ఎన్ఎస్‌డీసీ ఆధ్వర్యంలోని బీఎఫ్ఎస్ఐ సెక్టార్ స్కిల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అమలు చేస్తున్న బ్యాంక్ ఆఫ్ బరోడా HRM Apprenticeship Advt. 2025/02 ప్రోగ్రామ్ బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఇన్సూరెన్స్ రంగాల్లో నైపుణ్యంతో పాటు,పనిచేసే అనుభవం అందించేందుకు ప్రత్యేకంగా రూపొందించబడిందని ఆమె తెలిపారు.

జిల్లాలో మొత్తం 154 ఖాళీలు ఉన్నట్లు రాధిక వివరించారు. వీటిలో ఎస్సీ-26, ఎస్టీ-12, ఓబీసీ-49, ఈడబ్ల్యూఎస్-18, యూఆర్-49 ఖాళీలు ప్రకటించబడ్డాయి. శిక్షణ కాలం 12 నెలలు, నెలవారీ స్టైపెండ్ రూ 15,000 లభిస్తుందని ఆమె తెలిపారు. శిక్షణ ప్రదేశాలు అదిలాబాద్, అగ్నూర్, ఆర్మూర్, బడంగ్ పేట్, బల్లెపల్లె, బాటసింగారం, హైదరాబాద్, వరంగల్ వంటి ప్రాంతాల్లో ఉంటాయని పేర్కొన్నారు. అభ్యర్థులు గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి గ్రాడ్యుయేషన్ డిగ్రీ కలిగి ఉండాలని, వయస్సు 20-28 సంవత్సరాలు మధ్య ఉండాలని తెలిపారు. ప్రభుత్వ విధానాల ప్రకారం వయస్సులో సడలింపు వర్తిస్తుందని చెప్పారు. ఎంపిక విధానం మూడు దశల్లో ఉంటుందని రాధిక వివరించారు. మొదట ఇంటి నుంచే నిర్వహించే ఆన్లైన్ రిమోట్ - ప్రోక్టర్డ్ పరీక్ష, తర్వాత పత్రాల ధృవీకరణ, అనంతరం తెలుగు/ఉర్దూ భాషల్లో ప్రావీణ్యత పరీక్ష ఉంటుందని పేర్కొన్నారు. శిక్షణార్థులుగా ఎంపికైన వారు బ్యాంకు ఉద్యోగులుగా పరిగణించరన్నారు. దరఖాస్తులు NATS (https://education.gov.in) లేదా NAPS (https://www.apprenticeshipindia.org) ద్వారా సమర్పించవచ్చని తెలిపారు. పూర్తి వివరాలు https://bankofbaroda.bank.in మరియు https://bfsissc.com వెబ్‌సైట్లలో అందుబాటులో ఉన్నాయని చెప్పారు.
**సంప్రదించవలసిన నెంబర్లు: 7304976554, 7386376555.**

ఎస్సీ,ఎస్టీ, అభ్యర్థులకు దరఖాస్తు రుసుము లేదని రాధిక ప్రత్యేకంగా పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని యువత తప్పక సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పన అధికారిణి ఎం. రాధిక సూచించారు.

# మేడ్చల్ కలెక్టరేట్‌లో 'విక్టోరిస్' కారు ఆవిష్కరణ

- మారతి సుజుకి తాజా మోడల్
- అధునాతన సాంకేతికతతో మార్కెట్లోకి...



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్, 13):**
మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో 2025 సంవత్సరానికి చెందిన మారతి సుజుకి నూతన "విక్టోరిస్" కారును గురువారం ఘనంగా ఆవిష్కరించారు. వినియోగదారుల అవసరాలు, భద్రత, సౌకర్యాలను కేంద్రంగా తీసుకొని రూపొందించిన ఈ ఆధునిక మోడల్‌ను త్వరలో మార్కెట్లో అందుబాటులోకి తీసుకురానున్నట్లు కంపెనీ ప్రతినిధులు తెలిపారు.

ఆవిష్కరణ కార్యక్రమాన్ని తెలంగాణ జేఏసీ చైర్మన్ %డ% టీఎన్జీవో'స్ జిల్లా అధ్యక్షులు బి. రవి ప్రకాష్, మేడ్చల్ కలెక్టరేట్ ఏఓ ఎల్. రామ్మోహన్ రావు సంయుక్తంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో టీఎన్జీవో'స్ జిల్లా యూనిట్ నుంచి కోశాధికారి ఈ. శేష సాయి గిరికాంత్, సంయుక్త కార్యదర్శులు కె. అశ్విని, ఎం. నాగరాజు, ఈసీ సభ్యుడు ఎన్. విజయకాంత్, కలెక్టరేట్ యూనిట్ అధ్యక్షుడు కార్తీక్, ఖజానాదారు ఎల్. అక్షయ్ కుమార్, సంయుక్త కార్యదర్శి ఎం. చంద్రకాంత్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఈ. లక్ష్మీ ప్రసన్న, ప్రచార కార్యదర్శి పి. ఉమాకాంత్, ఈసీ సభ్యులు ఎం. వెంకట్ రెడ్డి, ఆర్. కిరణ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే టీఎన్జీవో'స్ ఫోర్త్ క్లాస్ యూనిట్ నుంచి అధ్యక్షుడు జెర్మియాస్, కార్యదర్శి డి. శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు మల్లారెడ్డి, ఈసీ సభ్యుడు రామ్ రెడ్డి హాజరయ్యారు. వరుణ్ మోటార్స్ తరఫున ఏఎస్ఎం సతీష్, ఎస్ఆర్ఎం లక్ష్మణ్,ఆర్ఎం నాగరాజ్, అలాగే ఆశిష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.
కలెక్టరేట్ ఉద్యోగులు చంద్ర కుమార్, ప్రవీణ్ కుమార్, జీతయ్య, రాకేష్ తదితరులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బీసీ-ఈబీసీ విద్యార్థుల విద్యాభివృద్ధే లక్ష్యం: ఝాన్సి రాణి

**... 2025-26 విద్యాసంవత్సరానికి**
**ప్రీ-మెట్రిక్ స్కాలర్‌షిప్ దరఖాస్తులు ప్రారంభం**



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(నవంబర్,13):**
ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల పిల్లల విద్యాభివృద్ధికి బీసీ సంక్షేమశాఖ అండగా నిలుస్తోందని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి టి. ఝాన్సి రాణి తెలిపారు. 2025-26 విద్యాసంవత్సరానికి 9వ, 10వ తరగతుల బీసీ, ఈబీసీ విద్యార్థుల కోసం ప్రీ-మెట్రిక్ స్కాలర్‌షిప్ పథకాన్ని గురువారం ఓ ప్రకటనలో ఆమె ప్రకటించారు.

ఈ పథకం కింద ప్రభుత్వ, జడ్పిహెచ్ఎస్, ఎయిడెడ్, మున్సిపల్ పాఠశాలల్లో చదువుతున్న అర్హులైన విద్యార్థులు తప్పనిసరిగా https://telanganaepass.cgg.gov.in వెబ్‌సైట్ ద్వారా ఆన్లైన్ దరఖాస్తులు సమర్పించాలి. అర్హత సాధించిన ప్రతి విద్యార్థికి రూ.4,000 ప్రీ-మెట్రిక్ స్కాలర్‌షిప్ మంజూరు చేస్తామని టి. ఝాన్సి రాణి పేర్కొన్నారు.

దరఖాస్తుకు అవసరమైన పత్రాల విషయంలో విద్యార్థులు పూర్తి జాగ్రత్త వహించాలని ఆమె వివరించారు. ఆధార్ కార్డు, కుల ధృవపత్రం, ఆదాయ ధృవపత్రం (గ్రామీణ రూ.1,50,000 లోపుబీ పట్టణ రూ.2,00,000 లోపు), పాస్‌పోర్ట్ సైజు ఫోటో, బ్యాంకు పాస్‌బుక్ కాపీ, స్టడీ సర్టిఫికేట్ మరియు ఆన్లైన్ దరఖాస్తు హార్డ్ కాపీఈ పత్రాలను పూర్తిగా జతపరచాలని సూచించారు.

ఆన్లైన్ దరఖాస్తు అనంతరం సమర్పించాల్సిన హార్డ్ కాపీలపై కూడా ఆమె స్పష్టత ఇచ్చారు. అభ్యర్థులు తమ ధృవీకరణ పత్రాలతో కూడిన హార్డ్ కాపీలను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లోని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి కార్యాలయానికి తప్పనిసరిగా అందజేయాలని కోరారు. పత్రాలు అసంపూర్ణంగా ఉంటే దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యే అవకాశం ఉన్నందున విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన గృహ నిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ పి.వి. గౌతమ్



వికారాబాద్, మేజర్‌న్యూస్ (నవంబర్ 13): వికారాబాద్ మునిసిపల్ పరిధిలోని ఎన్నేపల్లి వార్డులో ఇందిరమ్మ గృహ నిర్మాణాల పనులను పరిశీలించిన గృహ నిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ పి.వి. గౌతమ్. వీరితో పాటు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి, మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్ లు పాల్గొన్నారు.

# కాళోజి విలువలు చిరస్మరణీయం

**- మజీద్‌పూర్‌లో ఘనంగా వర్ధంతి వేడుకలు**



**శామీర్‌పేట, మేజర్ న్యూస్ (నవంబర్, 13):**
ప్రజాకవి, తెలంగాణ ఉద్యమకారుడు కాళోజి నారాయణరావు 23వ వర్ధంతి సందర్భంగా మేడ్చల్ జిల్లా అలియాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని మజీద్‌పూర్ గ్రామంలో గురువారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమాన్ని తుంకి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్, జిల్లా ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ తుంకి బిక్షపతి, మాజీ సర్పంచ్ ఎల్ల మల్లేష్, మాజీ ఎంపిటిసి సరసం అశోక్ రెడ్డి, నాయకులు కుడుముల వెంకటేష్, కత్తి రమేష్, తుంకి లక్ష్మయ్య, వెంకటేష్, అబ్బగౌని వెంకటయ్య, పల్లె రాంబాబు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి...

- బాల్య వివాహాలు చేస్తే చట్ట రిత్యా చర్యలు
- కరణ్ కోట్ ఎస్ఐ రాథోడ్ వినోద్
- ర్యాగింగ్, చిలిపి చేష్టల పై విద్యార్థులకు అవగాహన



**తాండూర్ రూరల్ ,మేజర్ న్యూస్( నవంబర్ 13):**
సైబర్ నేరాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని కరణ్ కోట్ ఎస్ఐ రాథోడ్ వినోద్ తెలిపారు.మండల పరిధిలోని జిన్ గుర్తి గేటు సమీపంలోని తెలంగాణ మోడల్ హైస్కూల్లో సైబర్ నేరాలు, బాల్య వివాహాలపై గురువారం కళాశాల ఆవరణలో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్ర మం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కరన్ కోట్ ఎస్సై రాథోడ్ వినోద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....పోక్సో యాక్ట్, సైబర్ నేరాలు, మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు.విద్యార్థులకు సెల్ ఫోన్ పై సోషల్ మీడియా పై అవగాహన కల్పించారు.అనంతరం విద్యార్థుల వార్షిక పరీక్ష ఫీజును మాడపాటి శరన్ విరాళం అందించినట్లు పేర్కొన్నారు.

# నేడు షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ...

**ముఖ్య అతిథులుగా తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి**



తాండూర్ రూరల్, మేజర్ న్యూస్ (నవంబర్ 13): తాండూరు మండల తాండూరు పట్టణ, షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను అందిస్తున్నట్లు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి పాల్గొని లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను అందించడం జరుగుతుందని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# మధుమేహంపై జాగ్రత్త వహించాలి

## తెలంగాణ దేశంలో నాలుగో స్థానంలో: డాక్టర్ శరత్ చంద్ర

బంజారాహిల్స్,మేజర్ న్యూస్:ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా ఎస్ఆర్ నగర్‌లో జరిగిన అవగాహన కార్యక్రమంలో జయంతి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్, సీనియర్ కార్డియాలజిస్టు డాక్టర్ కే. శరత్ చంద్ర మాట్లాడుతూ మధుమేహం వేగంగా పెరుగుతోందని, ఇది గుండె, మెదడు, కిడ్నీలకు తీవ్రమైన ప్రమాదం కలిగిస్తుందని హెచ్చరించారు. మధుమేహ రోగుల్లో 80% మందికి రక్తపోటు కూడా ఉంటుందని, ఇది సమస్యను మరింత ప్రమాదకరంగా మారుస్తుందని తెలిపారు. తెలంగాణాలో మధుమేహం ప్రబలంగా ఉండి దేశంలో నాలుగో స్థానంలో ఉందన్నారు. యువతలోనూ ఈ వ్యాధి పెరుగుతుండటం ఆందోళనకరమని చెప్పారు. అధిక కార్బోహైడ్రేట్ ఆహారం, శారీరక శ్రమలేని జీవనశైలి ప్రధాన కారణాలని నిపుణులు సూచించారు.కిడ్నీ, స్ట్రోక్, న్యూరోపతి వంటి తీవ్రమైన సమస్యలకు మధుమేహమే మూలమని వైద్యులు ప్రవీణ్ కుమార్, ప్రణుతి, సుందర్ సింగ్‌ల వివరించారు.

# అల్మాస్‌గూడ కోమటికుంట చెరువులో పరిశుభ్రత కార్యక్రమం

### "ప్రజల విజ్ఞప్తికి వెంటనే స్పందించిన బడంగ్‌పేట్ మున్సిపల్ కమిషనర్"

బాలాపూర్, మేజర్ న్యూస్ (నవంబర్ 13): దయల్ యువర్ కమిషనర్.... కార్యక్రమంలో భాగంగా ప్రజల అభ్యర్థనకు స్పందిస్తూ బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శ్రీమతి సరస్వతి, కాంగ్రెస్ నాయకులు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ సిబ్బందితో కలిసి అల్మాస్‌గూడ కోమటికుంట చెరువు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచే చర్యలను ప్రారంభించారు.

ఈ సందర్భంగా అధికారులు మార్నింగ్ వాకర్స్, స్థానికులతో మాట్లాడి సమస్యలను పరిశీలించారు. చెరువు చుట్టుపక్కల పేరుకుపోయిన పిచ్చి మొక్కలను జెసిబి సాయంతో తొలగించి, నీరు నిల్వ ఉన్న ప్రదేశాల్లో బ్లీచింగ్ పోడి మరియు ఆయిల్ బాల్స్ స్ప్రే చేయించారు.

కాంగ్రెస్ నాయకుడు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. కోమటికుంట చెరువును శుభ్రంగా, అందంగా ఉంచేందుకు మున్సిపల్ కమిషనర్ సరస్వతి సహకారంతో తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

అల్మాస్‌గూడ ప్రజల తరపున కమిషనర్ సరస్వతి కి మరియు మున్సిపల్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సమస్యకు వెంటనే స్పందించి చర్యలు చేపట్టడం పట్ల స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు.

# సిఐటియు రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులుగా కామ్రేడ్ దాసరి బాబు ఏకగ్రీవ ఎన్నిక

### "కార్మికుల హక్కుల కోసం రాజీ లేని పోరాటం కొనసాగిస్తాం.. దాసరి బాబన్న"

బాలాపూర్, మేజర్ న్యూస్ (నవంబర్ 13): సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు) రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యుడిగా మీర్ పేట్ కు చెందిన దాసరి బాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మీర్ పేట్ సిఐటియు కార్యాలయంలో సిఐటియు కమిటీ సమావేశం సిఐటియు నాయకుడు శివ అధ్యక్షత వహించారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు సీనియర్ నాయకుడు యాదగిరి చారి మాట్లాడుతూ..

గత 45 సంవత్సరాలుగా బాలాపూర్ మండలంలో సిఐటియు నాయకత్వంలో ఎన్నో కార్మిక పోరాటాలు విజయవంతంగా సాగాయి. ఈ క్రమంలో దాసరి బాబన్నను జిల్లా కమిటీ సభ్యుడిగా ఎన్నుకోవడం సిఐటియు బలాన్ని మరింత పెంచుతుంది, అని పేర్కొన్నారు. అలాగే, జిల్లా రాష్ట్ర నాయకత్వానికి విప్లవ ధన్యవాదాలు తెలిపారు.తదుపరి ప్రసంగించిన దాసరి బాబు మాట్లాడుతూ.. కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతాను. కార్మిక సమస్యల పరిష్కారం మా ప్రధాన లక్ష్యం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను సిఐటియు ఎప్పటికప్పుడు ఎండగడుతుందిని అన్నారు. కార్మికుల రక్షణకై రాజీ లేని పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. బాలాపూర్ మండలంలోని జలపల్లి, మీర్ పేట్, బడంగ్‌పేట్ మున్సిపల్ పరిధిలో కార్మికుల సమస్యల పరిష్కారానికి ముందుండి కృషి చేస్తా, అని పేర్కొన్నారు %జూ%. ప్రజల్లోకి వెళ్లి, సమస్యలు తెలుసుకొని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటాను.

జిల్లా కమిటీ సభ్యుడిగా అవకాశం ఇచ్చినందుకు సిఐటియు జిల్లా, రాష్ట్ర నాయకత్వానికి బాబు విప్లవ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బి సి డబ్ల్యూ యు అధ్యక్షుడు నీలం వెంకయ్య, మల్లికార్జున్, నరసింహ, బురాన్, ఏడుకొండలు, జగదీష్, ఆదాము, చంద్రశేఖర్, ట్రాన్స్‌పోర్ట్ యూనియన్ నాయకులు లక్ష్మారెడ్డి, కిషన్, మున్సిపల్ కార్మికులు మంగమ్మ, నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

# దొంగల గ్యాంగ్‌కు చెక్.. ముగ్గురు అరెస్ట్

### 14 కేసుల్లో పాల్పడిన నిందితుల వద్ద నుంచి రూ.1.50 లక్షల విలువైన బంగారు ఆభరణాలు స్వాధీనం

బాలాపూర్, మేజర్ న్యూస్ (నవంబర్ 13): రాచకొండ కమిషనరేట్ పరిధిలో వివిధ పోలీస్ స్టేషన్లలో నమోదైన దొంగతనాల కేసులను ఛేదిస్తూ, బాలాపూర్ పోలీసులు ముగ్గురు నిందితులను పట్టుకున్నారు. వీరిని విచారించగా మేడిపల్లి, జవహర్‌నగర్, బాలాపూర్ ప్రాంతాల్లో జరిగిన దొంగతనాల్లో వీరి ప్రమేయం బయటపడిందిని బాలాపూర్ సిఐ ఎం సుధాకర్ విలేకరుల సమావేశంలో వెల్లడించారు.జల్ పల్లి, మహేశ్వరం, రాజకొండ, బడంగ్‌పేట్ పోలీస్ స్టేషన్ల పరిధిలో 14 దొంగతనాల కేసుల్లో వీరు పాల్గొన్నట్లు నిర్ధారణ అయింది. నిందితుల వద్ద నుంచి 100 గ్రాముల బంగారు ఆభరణాలు,1500 గ్రాముల సిల్వర్, 4 సెల్ ఫోన్లు నగదు, ఒక పల్సర్ బైకును స్వాధీనం చేసుకున్నారు. బాలాపూర్ ఎస్హెచ్ఓ ఎం.సుధాకర్ వెల్లడించిన నిందితుల వివరాలు: కిరణ్ పటేల్ (25) తండ్రి బాబు శెట్టి పండ్లు విక్రేత, మల్లాపూర్ ఎక్స్ రోడ్ శివ హోటల్ సమీపంలో నివాసి, రామ్ శెట్టి వత్సల్ (22) తండ్రి విజయ్ కుమార్ క్యాబ్ డ్రైవర్, కె హెచ్ బి కాలనీ బాల్ భవన్ గార్డెన్, దీర్ఘకాలం దొంగతనాల్లో నిమగ్నుడు, అశోక్ మధనా (27) తండ్రి విద్యా చరణ్, రియల్ ఎస్టేట్ వ్యాపారి కె హెచ్ బి కాలనీ జన్వాడ రోడ్డు ముగ్గురు కర్ణాటక రాష్ట్రా బీదర్ జిల్లా నివాసులు.వీరు 331(4), 305(ఏ) బి ఎన్ ఎస్ సెక్షన్ల కింద మేడిపల్లి, బాలాపూర్, జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్లలో నమోదైన ఏడు కేసుల్లో ప్రధాన నిందితులుగా ఉన్నారు.

ఆ నిందితులు రాత్రి వేళల్లో తాళం వేసిన నున్న ఇళ్లను గమనించి, యజమానులు లేని సమయంలో తలుపులు బద్దలుకొట్టి బంగారు ఆభరణాలు, నగదు, విలువైన వస్తువులు దోచుకునేవారు.ఇక మూడవ నిందితుడు ఏ (3), దొంగిలించిన వస్తువులను ఢీబర్ కర్ణాటక రాష్ట్రం లోని విక్రయదారులకు అమ్మి డబ్బు పంచుకునేవారు.

రాచకొండ పోలీస్ కమిషనర్ జి. సుధీర్ బాబు, డీసీపీ మహేశ్వరం ఎస్. సుశీల, అడిషనల్ డీసీపీ జాన్‌రెడ్డి, ఏసీపీ ఆత్మకూరు మల్లేష్ పర్యవేక్షణలో బాలాపూర్ సబ్ ఇన్స్పెక్టర్ ఎన్. కోటేశ్వర్ రావు, ఇతర సిబ్బంది సంయుక్తంగా ఈ ఆపరేషన్ నిర్వహించారని సీఐ సుధాకర్ పేర్కొన్నారు.ప్రజలు తమ ఇళ్ల వద్ద సీసీ కెమెరాలు అమర్చుకోవాలి. అనుమానాస్పద వ్యక్తులను గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలిని రాచకొండ పోలీసులతో పాటు బాలాపూర్ సిఐ సుధాకర్ పోలీస్ సిబ్బంది విజ్ఞప్తి చేశారు.

# సాదాత్ నగర్‌లో స్క్రాప్ గోదాములో అగ్నిప్రమాదం

### "బాలాపూర్ పోలీసులు, ఫైర్ సిబ్బంది అప్రమత్తం"

బాలాపూర్, మేజర్ న్యూస్ (నవంబర్ 13): సాదాత్‌నగర్‌లోని సాయిబాబా ఆలయం వెనుకభాగంలో ఉన్న స్క్రాప్ మరియు రిపేర్ గోదాములో గురువారం ఉదయం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. పొగలు ఎగసిపడుతున్నట్లు గుర్తించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు.

సమాచారం అందుకున్న వెంటనే బాలాపూర్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు ఫైర్ సిబ్బందికి సహకరించారు. చాంద్రాయణగుట్ట, మొఘల్‌పుర ఫైర్ స్టేషన్ల నుంచి రెండు ఫైర్ ఇంజిన్లు దూసుకొచ్చి, కష్టపడి మంటలను అదుపులోకి తెచ్చాయి.

ప్రాథమిక సమాచారం ప్రకారం, ఆ గోదాం స్క్రాప్ పదార్థాల నిల్వ మరియు వాహనాల రిపేర్ పనులకు వినియోగంలో ఉంది. మంటల కారణంగా గోదాములోని వస్తువులు దగ్ధమయ్యాయి. అయితే, ఎటువంటి ప్రాణనష్టం జరగలేదని అధికారులు తెలిపారు.

అగ్నిప్రమాదానికి గల కారణాలను బాలాపూర్ ఎస్ హెచ్ ఓ అధికారి ఎం సుధాకర్ ఆదేశాల మేరకు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రాపర్టీ నష్టం విలువ అంచనాలు చేయడానికి సంబంధిత అధికారులు విచారణ కొనసాగిస్తున్నారు.

# మల్రెడ్డి రాంరెడ్డి నగర్ కాలనీలో సీసీ రోడ్ అభివృద్ధి పనులకు శ్రీకారం

### -"14 లక్షల రూపాయలతో జనరల్ ఫ్రెండ్స్ పనులు ప్రారంభం"

### -"కాలనీ అభివృద్ధికి కాంగ్రెస్ కట్టుబాటు.. నవారు మల్లారెడ్డి"

బాలాపూర్, మేజర్ న్యూస్ (నవంబర్ 13): బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అల్మాస్‌గూడ గ్రామానికి చెందిన 26వ డివిజన్ మల్రెడ్డి రాంరెడ్డి నగర్ కాలనీ రోడ్ నంబర్–2లో సీసీ రోడ్ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ పనులు జనరల్ ఫండ్స్ రూ.14 లక్షల వ్యయంతో చేపట్టబడ్డాయి.

ఈ సందర్భంగా కాలనీ వాసులతో కలిసి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నవారు మల్లారెడ్డి రోడ్డు పనుల ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి సమాన ప్రాధాన్యం ఇస్తోందని ఆయన పేర్కొన్నారు.గత బీఆర్ఎస్ పాలనలో బడంగ్ పేట్ మున్సిపల్ పరిధిలో అభివృద్ధి పనులు నిర్లక్ష్యం చేయబడటంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారని తెలిపారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆ లోటును పూడ్చేందుకు కట్టుబడి ఉందని అన్నారు. ముఖ్యంగా అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, అంతర్గత రోడ్లు, మెయిన్ రోడ్ల అభివృద్ధి పనులకు ప్రాధాన్యం ఇస్తోందని అన్నారు. సీసీ రోడ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసినందుకు సీఎం రేవంత్‌రెడ్డి, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి శ్రీధర్ బాబు, మహేశ్వరం ఇన్‌చార్జ్ కే.ఎల్.ఆర్, మాజీ మేయర్ పారిజాత నర్సింహారెడ్డి, మున్సిపల్ కమిషనర్ సరస్వతి, డీఈ, ఏఈ అధికారులకు కాలనీ వాసుల తరపున నవారు మల్లారెడ్డి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జగన్నాథం, యాదగిరి, పోతులూరి చారి, మనోహర్ రెడ్డి, వెంకటరమణ, బాషా, వెంకటేశ్వర్లు, అశోక్ చారి, మహేష్ తదితర కాలనీ వాసులు పాల్గొన్నారు.

# యూనివర్సిటీ క్యాంపస్‌లా సిటీ సెంట్రల్ లైబ్రరీ!!

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : సిటీసెంట్రల్ లైబ్రరీ (శ్రీవట్టికోట ఆళ్వారు స్వామి స్మారక నగర కేంద్ర గ్రంథాలయం)లో గ్రంథాలయ వారోత్సవాలు నేటినుండి నిర్వహిస్తున్నారు. ఈ సందర్బంగా లైబ్రరీ చరిత్ర సంక్షిప్తంగా ...హైదరాబాద్ నగర గ్రంథాలయ సంస్థ 1961 అక్టోబర్ 2న ప్రారంభమైంది.64యేళ్ళు పూర్తి అయ్యింది. హైదరాబాద్ నగర గ్రంథాలయ సంస్థ కు ఇప్పటివరకు 9మంది ఛైర్మెన్లు బాధ్యతలు నిర్వహించారు. పి.కదిరావన్ ఐఏఎస్(6 ఫిబ్రవరి 24నుండి 10డిసెంబర్ 2024 )ఇన్‌చార్జ్‌గా బాధ్యతలు నిర్వహించారు. సంస్థ తొలి ఛైర్మెన్‌గా కోదాటి నారాయణరావు(1961-64), దేవులపల్లి రామానుజరావు (1965-72), మామిడి భోజిరెడ్డి(1973-87), ఏ.శ్రీనివాస్ (1988-92), రమేశ్‌రెడ్డి(1992-98),గడ్డం శ్రీనివాస్ యాదవ్(2006-10) సామ కృష్ణారెడ్డి(2010-14)కే.ప్రసన్న(2017-5జనవరి 24)పి.కదిరావన్ ఐఏఎస్6 ఫిబ్రవరి 24నుండి 10డిసెంబర్ 2024) కేశిరెడ్డి ఉపేందర్‌రెడ్డి(11డిసెంబర్ 24 నుండి...).ఈ గ్రంథాలయంలో 2లక్షలకు పైగ పుస్తకాలు ఉన్నాయి.ఓందేవి మహేంద్ర,కే.రామారావు, పాండురంగారెడ్డి, జనార్ధనరెడ్డి, ఇక్బాల్ ముజఫర్ అహ్మద్, జనార్ధనెడ్డి(రెండోసారి), రాఘవరావు... ఉమారాణి, వి.నాగేశ్వరరావు.పి.పద్మజ(18 జూన్ 2018 నుండి కార్యదర్శిగా పనిచే స్తున్నారు. ఇలా31మంది కార్యదర్శులు బాధ్యతలు నిర్వహించారు .గ్రంథాలయ సంస్థ పరిధిలో 82గ్రంథాలయాలు పనిచేస్తున్నాయి.ఓందేవి మహేంద్ర తొలికార్యదర్శి(1960-65)పనిచేసారు. ఓందేవి మహేంద్ర, ఆర్.లలిత, ఎం.అలివేలు, తలత్ జహాన్, పి.నీరజ(3సార్తు), కే.శశిజాదేవి, ఉమారాణి, పద్మజ 8మంది కార్యదర్శులు మహిళలే కావడం విశేషం.సిటీ సెంట్రల్ లైబ్రరీ పోటీపరీక్షలకు సిద్ధ మవుతున్న యువతకు ప్రధాన కేంద్రంగా మారింది. వీరికోసం ప్రత్యేక కంప్యూటర్ హాల్ ఉంది. టెక్స్ట్‌బుక్ సెక్షన్.పోటీపరీక్షల బుక్ సెక్షన్, పాతన్యూస్ పేపర్ల సెక్షన్, బాలల కోసం ప్రత్యేక సెక్షన్ , సీనియర్ సిటిజన్స్ సెక్షన్, పీరియాడికల్స్ సెక్షన్, విద్యార్థినులకోసం గ్రౌండ్ ఫ్లోర్‌లో , విద్యార్థుల కోసం సెకండ్ ఫ్లోర్‌లోనూ, గ్రౌండ్ ఫ్లోర్‌లోనూ రీడింగ్ హాల్స్, వరండాలోనూ రీడింగ్ కోసం ఏర్పాట్లు చేసారు.అంధుల కోసం ప్రత్యేక కంప్యూటర్ రూం ఉంది. రోజువారి పుస్తకాలు తీసుకెళ్ళేవారి కోసం, పుస్తకాలు చదివేవారికోసం పుస్తక భాండాగారం సెక్షన్ వుంది. దాన్లో మహిళల రీడింగ్ టేబుల్స్ ఉన్నాయి. ప్రాంగణంలోనూ రీడింగ్ కోసం కెటాయించారు. సీసీఎల్ చుట్టూ పార్కింగ్ సౌకర్యం కోసం రోడ్డు నిర్మించారు. మహిళలకు ప్రత్యేక టాయ్‌లెట్స్, యువకులకోసం ప్రత్యేక టాయ్‌లెట్స్ , కింద్ర గ్రౌండ్‌ఫ్లోర్‌లోకూడా టాయిలెట్స్ ప్రారంభించారు. సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకోసం ఫస్ట్‌ఫ్లోర్‌లో ఓ ఆడిటోరియం, గ్రంథాలయ ప్రాంగణంలో ఓపెన్ ఆడిటోరియం ఉన్నాయి.

# బొమ్మరాసిపేటలో డంపింగ్‌యార్డు ప్రతిపాదనపై కీలక పరిణామం

- ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించిన మైనంపల్లి హనుమంతరావు
- స్థలంలోనే కలెక్టర్‌తో ఫోన్ సంభాషణ
- "గ్రామస్థుల అభ్యంతరాలు పరిగణలోకి తీసుకుంటాం" హామీ
- రైతుల్లో ఉపశమనం - సంతోషం వ్యక్తం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(నవంబర్,13):

శామీర్‌పేట్ మండలంలోని బొమ్మరాసిపేట%–%పొన్నాల మధ్య ప్రతిపాదిత డంపింగ్‌యార్డు విషయంలో గ్రామంలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించేందుకు మల్కాజిగిరి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నాయకుడు మైనంపల్లి హనుమంతరావు గ్రామాన్ని సందర్శించారు. డంపింగ్‌యార్డు కోసం మునిసిపల్ అధికారులు జిల్లా కలెక్టర్‌కు ప్రతిపాదనలు పంపిన తర్వాత గ్రామస్థులు పలుదినాలుగా ఆందోళన చేస్తున్న విషయం తెలిసిందే..., ఇప్పటికే వారు కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించినట్టుతో పాటు, మండల%–%మున్సిపల్ అధికారులకు తమ నిరసన తెలియజేశారు. రైతులు మైనంపల్లిని ప్రతిపాదిత స్థలానికి తీసుకెళ్లి పరిస్థితిని వివరించారు. చెరువు, సాగుభూములు నేరుగా ప్రభావితమయ్యే అవకాశం ఉందని, ఇక్కడ డంపింగ్‌యార్డును ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబోమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మైనంపల్లి హనుమంతరావు వెంటనే అదే స్థలం నుండి జిల్లా కలెక్టర్‌కు ఫోన్ చేసి గ్రామస్థుల అభ్యంతరాలను వివరించారు. గ్రామ పరిస్థితులపై పూర్తిగా సమాచారం అందుకున్న కలెక్టర్, "గ్రామస్థుల అభ్యంతరాలను పరిగణలోకి తీసుకుని తగు చర్యలు తీసుకుం టాము" అని సానుకూలంగా స్పందించినట్లు మైనంపల్లి గ్రామస్తులకు తెలిపారు. ఈ హామీపై రైతులు ఉపశమనం వ్యక్తం చేస్తూ సంతోషం వ్యక్తం చేశారు. తదుపరి, బొమ్మరాసిపేట–పొన్నాల గ్రామాల రైతులు మైనంపల్లి హనుమంతరావుకు, శామీర్‌పేట్ మాజీ జెడ్పీటీసీ, మేడ్చల్ నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి నక్క ప్రభాకర్ గౌడ్‌లకు వినతిపత్రం సమర్పించి, ఇక్కడ డంపింగ్‌యార్డు ఏర్పాటు కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో బొమ్మరాసిపేట కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు అంబలి అశోక్, గ్రామ పెద్దలు



సింగిరెడ్డి సాయిరెడ్డి, అయ్యనగారి లక్ష్మణ్ రెడ్డి, ఎం. భాస్కర్ రెడ్డి, కావలి బాలయ్య, రాచకొండ గోపాల్, నర్ర బుచ్చిరెడ్డి, ఎర్ర దేవేందర్, అలాగే గ్రామ మహిళలు బ్యాగరి పద్మ, బ్యాగరి మంగమ్మ, పంబలి లక్ష్మమ్మ, ఎర్ర ముత్తమ్మ, ములుగు యాదమ్మ, కె. మహేందర్ రెడ్డి, గొల్ల పర్వతాలు, గొల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నూతనకల్‌లో బ్యాటరీల దొంగతనం కలకలం..!

- ఆర్టీసీ బస్సులు నిలిపివేత
- విద్యార్థులకు తీవ్ర ఇబ్బంది

**మేడ్చల్, మేజర్ న్యూస్, నవంబర్, 13):**

ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని నూతనకల్ గ్రామపంచాయతీలో బుధవారం అర్ధరాత్రి దొంగలు చేసిన బ్యాటరీల దొంగతనం కలకలం రేపింది. గ్రామ బస్టాండ్ వద్ద నైట్ హాల్ట్‌లో నిలిపిన ఆర్టీసీ బస్సు (AP29Z 3238) నుండి రెండు బ్యాటరీలను దుండగులు ఎత్తుకుపోయారని బస్సు డ్రైవర్ తెలిపారు. అదే సమయంలో నరేష్‌కు చెందిన డీసీఎం వాహనంలోని బ్యాటరీను కూడా దొంగలు అపహరించారు. స్థానికుల పేర్కొన్న వివరాల ప్రకారం, దొంగలు కారులో డబిల్‌పూర్ వైపు నుండి వచ్చి ముందుగా అక్కడ మూడు ట్రాక్టర్ల బ్యాటరీలను ఎత్తుకెళ్లి అనంతరం నూతనకల్‌కు చేరుకుని ఆర్టీసీ బస్సు, డీసీఎం వాహనాల బ్యాటరీలను దొంగలించారని తెలిపారు. ఇటీవలే డబిల్‌పూర్, నూతనకల్ ప్రాంతాల్లో బావుల వద్ద బోరు మోటర్లు ఎత్తుకుపోయిన ఘటన మరవకముందే మరో దొంగతనం జరగడంతో రైతులు ఉలిక్కిపడుతున్నారు.

బాధితుల ఫిర్యాదు మేరకు మేడ్చల్ పోలీసులు




కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

**ఆర్టీసీ బస్సులు నిలిపివేత:**

నూతనకల్ గ్రామంలో భద్రతా లోపం కారణంగా నిలిపిన బస్సు బ్యాటరీలు దొంగతనం కావడంతో గ్రామానికి బస్సు సర్వీసులను తాత్కాలికంగా రద్దు చేసినట్లు మేడ్చల్ డిపో అధికారులు తెలిపారు. దీంతో పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

**డిపో మేనేజర్ వివరణ:**

"నూతనకల్ గ్రామంలో రాత్రిపూట సెక్యూరిటీ లేకపోవడంతో బస్సు బ్యాటరీలు దొంగిలించబడ్డాయి. అందువల్ల తాత్కాలికంగా బస్సులను నిలిపివేశాం," అని మేడ్చల్ డిపో మేనేజర్ తెలిపారు.

# మెరుగైన విద్య, వైద్య, రవాణా సౌకర్యాలు కల్పించాలి

- ఉచిత పథకాలు కాదు...
- పార్టీలు, ప్రభుత్వాలు వైఖరి మార్చుకోవాలి
- తెలంగాణ ఉద్యమ నేత, వీడిడిఎఫ్ చైర్మన్ కే.శ్రీనివాస్



వికారాబాద్, మేజర్ న్యూస్ (నవంబర్ 13):ఓట్లు దండుకోవడం కోసం రాజకీయ పార్టీలు ఉచితాలు ప్రకటిస్తూ ప్రజలకు అత్యవసర మైన విద్య, వైద్య,రవాణా సౌకర్యాలను నిర్లక్ష్యం చేస్తూ వస్తున్నాయని తెలంగాణ JAC పశ్చిమ రంగారెడ్డి జిల్లా మాజీ చైర్మన్,వికారాబాద్ డిస్ట్రిక్ట్ డెవలప్ మెంట్ ఫోరం చైర్మన్ కే.శ్రీనివాస్ ఆరోపించారు. విద్య,వైద్య, రవాణా సౌకర్యాలు కల్పిస్తే ప్రజలు సంతోషంగా ఉంటారని,దేశం రాష్ట్రం అభివృద్ధి చెందుతాయని అభిప్రాయ పడ్డారు.ఉచితాలు ప్రజలు అడగడం లేదని, రాజకీయ పార్టీ లే సామాన్య ప్రజలకు ఉచితాల ఎర చూపించి ఓట్లు వేయించు కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉచితాలు ప్రకటించడంలో ఏ పార్టీ తక్కువ కాదని, ఎన్నికల వేళ పోటీ పడి ఉచిత హామీలు ప్రకటిస్తున్నారని అన్నారు.ఆర్థిక సంక్షోభం సృష్టిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.

తెలంగాణలో రాష్ట్ర ఏర్పాటు నుండి నేటి వరకు విద్య,వైద్య, రవాణా రంగాలపై ప్రభుత్వాలు సరైన దృష్టి పెట్టలేదని అన్నారు.ప్రభుత్వ విద్యా సంస్థలు నిర్వీర్యం అయ్యే పరిస్థితులు నెలకొన్నాయని,ఎయిడెడ్ విద్యా సంస్థలు దాదాపు అన్ని మూత పడ్డాయని,తదుపరి ప్రభుత్వ పాఠశాలల, కళాశాలల వంతు వచ్చేలా ఉందని అభిప్రాయ పడ్డారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సౌకర్యాలు సరైన మందులు, డాక్టర్లు,సిబ్బంది లేక ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులనే నమ్ముకొని బ్రతుకుతున్నారని అన్నారు. ముఖ్యంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సరైన రోడ్లు,రవాణా సౌకర్యాలను మెరుగు పరచకుండా ప్రతి రోజూ వందల ప్రమాదాలు,మరణాలు సంభవిస్తూన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదాలు– మరణాలు జరిగినప్పుడు ప్రభుత్వాలు,ప్రజాప్రతినిధులు పరామర్శించడం,ఎంతో కొంత ఎక్స్గ్రేషియా ఇవ్వడం,ఆ తరువాత మరిచి పోవటం జరుగుతుందని అన్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు హడావుడి చేయడం కాదు, ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన చర్యలపై దృష్టి సారించాలని ప్రజాప్రతినిధులకు ఆయన సూచించారు.దక్షిణ తెలంగాణలో ఏ గ్రామానికి రోడ్లు సరిగా లేవని, డిపోలలో కొత్త బస్సులు లేవని,చాలా వరకు డొక్కుకాలం గడిచిన బస్సులతోనే రవాణా నడుస్తుందని అన్నారు. ప్రమాదాలతో మన ఇంట్లో ఎవరైనా చనిపోతే బాధ తెలుస్తుందని,ప్రజల ప్రాణాలు కూడా మన ఇంటి వారి ప్రాణాలుగా భావించి రోడ్ల నిర్మాణంపై వెంటనే చర్యలు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. పార్టీలు తమ వైఖరిని మార్చుకొని ఉచిత హామీలకు స్వస్తి పలకాల ని, మెరుగైన విద్య, వైద్య, రవాణా సౌకర్యాలు కల్పిస్తూ ప్రజలకు మెరుగైన జీవితాన్ని ఇవ్వాలని ఆయన కోరారు.

# అర్హులైన ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు

- ప్రజా ప్రభుత్వ సంకల్పం
- టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్

**శామీర్‌పేట, మేజర్ న్యూస్ (నవంబర్, 13):**

అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి, టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ తెలిపారు.

గురువారం మేడ్చల్ జిల్లా మూడు చింతలపల్లి మండలం పొన్నాల్ గ్రామంలో, మాజీ ఉపసర్పంచ్ గడ్డం రమేష్‌తో కలిసి ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారురాలు భవాని గృహప్రవేశానికి హాజరైన ఆయన, రిబ్బన్ కట్ చేసి పూజా కార్యక్రమంలో పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ%ొ%ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నిరుపేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయడమే తమ ధ్యేయమని చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇల్లు అందే వరకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి, అలియాబాద్, మూడు చింతలపల్లి మున్సిపాలిటీల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంకి రమేష్, వెంకటేష్, మాజీ ప్రజా ప్రతినిధులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

